TIMES OF VARTHA (06-02-24)fffR_times of varha main (13-2).qxd 2/6/2024 5:39 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | మంగళవారం, 06 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 212 | పేజీలు 10 | వెల : 6/-


## వచ్చేఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి

# 400 సీట్లు

- 370సీట్లతో బిజెపి మూడోసారి అధికారం చేపడుతుంది
- విపక్షాలకు అక్కడ కూడర్చునే అలవాటు అయ్యింది
- కాంగ్రెస్ బలమైన ప్రతిపక్షంగా వ్యవహరించడంలో విఫలం
- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో ప్రధాని మోడీ విసుర్లు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5 :** విపక్షాలు చాలాకాలం అటువైపే ఉండాలని సంకల్పం తీసుకున్నాయని, వారి కోరికను భగవంతుడు నెరవేరుస్తాడని భావిస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. దశాబ్దాల తరబడి అధికారంలో ఉన్నందున... అంతే సమయం ప్రతిపక్షంలో ఉండాలని వారు కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా మోదీ లోక్‌సభలో మాట్లాడారు. దేశ ప్రగతి ప్రస్థానాన్ని రాష్ట్రపతి వివరిస్తే.. దానిని కూడా ప్రతిపక్షాలు తప్పుబడు తున్నాయన్నారు. ఎన్నికల తర్వాత వారంతా ప్రేక్షకుల సీట్లకే పరిమితమవుతారని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఓటమి కోసమే వారు తీవ్రంగా కష్టపడుతున్నారని చురకలంటించారు. వంద రోజుల్లో మూడోసారి ఎన్డీయే అధికారంలోకి రాబోతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎన్డీయే తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అబ్ కీ బార్ మోదీ సర్కార్ అని ఖర్గే కూడా అంటున్నారని నవ్వుతూ చెప్పారు. బీజేపీకి 370కి పైగా సీట్లు వస్తాయని, ఎన్డీయేకు 400కు పైనే సీట్లు వస్తాయన్నారు.ప్రతిపక్షాలు ఈసారి కూడా ప్రతిపక్షంలోనే ఉంటారని ప్రధాని తెగేసి చెప్పారు. ప్రతిపక్షంలో ఉండటం కాంగ్రెస్ నేతలకు అలవాటైందని విమర్శించారు. కాంగ్రెస్ మళ్లీ ఒకే ప్రాడెక్ట్‌ను మళ్లీ లాంచ్ చేసే ప్రయత్నం చేస్తోందని పరోక్షంగా రాహుల్ గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. విఫల ప్రాడెక్ట్‌ను ఎన్ని సార్లు లాంచ్ చేస్తారని ప్రశ్నించారు. కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ పరాకాష్ట అని విమర్శించారు. ఇతర విపక్ష పార్టీలను

మిగతా 9లో..

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు విచారణ

- ఇడి పిటిషన్‌పై విచారణ 16కు వాయిదా



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5 :** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కవిత ఈడీ కేసు పిటిషన్‌పై విచారణ ఈనెల 16వ తేదీకి వాయిదా పడింది. అదే రోజున తుది విచారణ చేపడతామని సుప్రీంకోర్టు తెలిపింది. విచారణ సందర్భంగా ఈడీ నోటీసులకు కవిత హాజరుకావడంలేదని సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చిన అడిషనల్ సొలిసిటర్ జనరల్. ఈ ?క్రమంలో ఈడీ నోటీసులను సవాల్ చేయడం వల్లే హాజరుకాలేదని చెప్పిన కవిత తరఫు లాయర్ కపిల్ సిబల్. అనంతరం, కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అభిషేక్ బెనర్జీ, నళిని చిదంబరం, కవిత కేసులను ఉమ్మడిగా విచారిస్తామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈనెల 16వ తేదీన తుది వాదనలకు సిద్ధంగా ఉండాలని కోర్టు సూచించింది. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) కవితను పలుమార్లు విచారించిన విషయం తెలిసిందే. దీంతో, ఈడీ విచారణపై కవిత సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో లిక్కర్ కేసులో తనకు ఈడీ ఇచ్చిన సమన్లు రద్దు చేయాలని పిటిషన?? దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి తనపై ఎలాంటి బలవంతపు చర్యలు ఈడీ తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీం కోర్టును కవిత కోరారు.

## ఖమ్మంలో నలుగురు విదేశీయులు అరెస్ట్

**ఖమ్మం,ఫిబ్రవరి5 :** నలుగురు బంగ్లాదేశ్ వ్యక్తులు ఖమ్మంలో అక్రమంగా నివాసం ఉంటున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరంతా నకిలీ పత్రాలతో ఆధార్ సహా వివిధ ధ్రువపత్రాలు పొందారు. వీరిలో ఇద్దరికి ఇండియా పాస్‌పోర్టులు కూడా ఉండటం విశేషం. నకిలీ పత్రాలతో భారత్ లో ఉంటున్న నలుగురు నిందితుల్ని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను మొహమ్మద్ సాగర్ (బోడ సాగర్) (24), మొహమ్మద్ నూర్‌నబీ (షేక్ నూర్‌నబీ) (32), మహమ్మద్ అమినూర్ మండల్ (26) షేక్ జమీర్ (మహమ్మద్ జమీర్) (30)గా గుర్తించారు. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు వివరాలను ఖమ్మం పోలీసు కమిషనర్ సునీల్‌దత్ వెల్లడించారు. శాగురి ఖాతూన్ (శిల్ప) చాలా ఏళ్ల కిందట బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా ముంబయికి వచ్చి పని చేసుకునేది. అక్కడ ఖమ్మం నివాసి అయిన బోడ రాములుతో పరిచయం ఏర్పడింది. తర్వాత బోడ రాములతో సహజీవనం చేసింది. వీరికి ఒక బాబు పుట్టాడు. అనంతరం శిల్ప బంగ్లాదేశ్ వెళ్లి తన సోదరులైన నూర్‌నబీ, మొహమ్మద్ సాగర్‌లను ముంబైకి తీసుకువచ్చింది. అనంతరం వీరంతా ఖమ్మంకి చేరుకున్నారు. బోడ రాములు తండ్రిగా, శిల్పను తల్లిగా పేర్కొంటూ సాగర్ కు ఆధార్ సంపాదించుకుని.. ఖమ్మం శ్రీనివాస నగర్‌లో నివాసం ఉంటన్నారు. వీరంతా సెంట్రింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తర్వాత వీరి బంధువైన షేక్ జమీర్ బంగ్లాదేశ్ నుంచి ఇండియాకి వచ్చేశాడు. నాలుగో నిందితుడైన మండల్ సైతం 11 ఏళ్ల కిందటే బంగ్లాదేశ్ నుంచి

## అసెంబ్లీలో ఇక

# జలయుద్ధం

- సిద్ధం అవుతున్న అధికార విపక్షాలు
- కాంగ్రెస్ సవాళ్లపై ఘాటుగానే స్పందించిన బిఆర్ఎస్
- తగు విధంగా సమాధానం ఇస్తామన్న హరీష్



**హైదరాబాద్,ఫిబ్రవరి5 :** తెలంగాణలో రాజకీయాలు క్రమంగా వెక్కనున్నాయి. అధికార, విపక్షాల మధ్య జల జగడం రాజుకునే అవకాశం ఉంది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో జలయుద్ధం జరిగేలా ఉంది. సిఎం రేంవత్ రెడ్డి జలదోపిడీపై సవాళ్లు విసిరారు.

మిగతా 9లో..

## ఇలాంటి డ్రామాలతో దేశం అభివృద్ధి చెందదు

ఢిల్లీ క్రైం బ్రాంచ్ నోటీసుపై కేజ్రీవాల్ విసుర్లు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5 :** క్రైమ్ బ్రాంచ్ నోటీసు విషయంలో అరవింద్ కేజ్రీవాల్ బీజేపీని, కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తన ఇంటి ముందు 5 గంటల పాటు క్రైం బ్రాంచ్ అధికారులు డ్రామా ఆడేలా చేసింది బీజేపీ.. అతీషి ఇంటి ముందు 5 గంటల పాటు డ్రామా సాగిందని కేజ్రీవాల్ తెలిపారు. క్రైం బ్రాంచ్ అధికారులు తీసుకొచ్చిన నోటీసులో ఎలాంటి ఎఫ్ఐఆర్ ప్రస్తావన లేదని, ఇప్పటికీ నోటీసుకు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చామని తెలిపారు. అయితే ఇలాంటి డ్రామాలు దేశ ప్రగతికి దారితీయవని దుయ్యబట్టారు. ఢిల్లీ పోలీసు అధికారులు రాజకీయ నేతలు ఆడమన్నట్లుగా ఆడుతున్నారని..

మిగతా 9లో..

## రిజిస్ట్రేషన్లలో

# టిఎస్ బదులు టిజి

- మార్గదర్శకాలు రూపొందిస్తున్న రవాణాశాఖ
- పాత నంబర్లు యధావిధిగా ఉంటామంటున్న అధికారులు

**హైదరాబాద్,ఫిబ్రవరి5 :** తెలంగాణ మంత్రిమండలి సమావేశంలో తెలంగాణకు సంబంధిచి వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లలో రాష్ట్రం పేరును టీఎస్‌కు బదులుగా టీజీగా మార్చాలని నిర్ణయించచింది. దీంతో వాహనాల నంబర్ ప్లేట్లపై ఇక నుంచి టీఎస్‌కు బదులుగా టీజీ ఉండనుంది. ఈ మేరకు రవాణా శాఖ గైడ్‌లైన్స్ కూడా సిద్ధం చేస్తోంది. మరో రెండు మూడు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల కానున్నాయి. వానదారులపై భారం పడకుండా రవాణా శాఖ చర్యలు తీసుకుంటోంది. కాగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 1.50 కోట్లకు పైగా వాహనాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు కొత్తగా 10 వేల నూతన వాహనాల




రిజిస్ట్రేషన్స్ జరుగుతున్నాయి. అయితే ఇకపై కొత్తగా రిజిస్ట్రేషన్

మిగతా 9లో..

## అసాకర్యాలకు నిలయాలు ఎస్సి, ఎస్టీ వసతి గృహాలు

- పేరుకే ఎస్సీ ఎస్టీ పర్యవేక్షణ ఉన్నతాధికారులు...
- ఏనాడు పర్యవేక్షించి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు?
- 110 మంది విద్యార్థినుల భవిష్యత్తుకు బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తున్న తల్లిదండ్రులు

వివరాలు 9లో..

## అసెంబ్లీలో బిఆర్ఎస్ నేతల బండారం

# బయటపెడతాం

- మాజీ సిఎస్ సోమేశ్ బూబాగోతం కూడా వెల్లడిస్తాం
- కమిషన్ల కోసమే కెసిఆర్ కాళేశ్వరం నిర్మాణం
- బిఆర్ఎస్ నేత విమర్శలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి5 :** అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతల బండిరం బయట పడు తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు. ధరణి పేరుతో కోట్లు దోచు కున్నారని.. వారం రోజుల్లో మాజీ సీఎస్ సోమేష్ కుమార్ 5 వేల ఎకరాల భూమి భాగోతం బయటకు వస్తుందని తెలిపారు. కమిషన్ల కోసమే మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం ఆయన

మిగతా 9లో..

## పారదర్శకంగా వ్యవహరిస్తూ తూచా తప్పక నిబంధనలు పాటించాలి



**ఈవీఎం ల ఎఫ్.ఎల్.సి ప్రక్రియ పర్యవేక్షణలో**

**జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఈవీఎంల విషయంలో పూర్తి పారదర్శకంగా,నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు.జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం పరిశీలించారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు,బ్యాలెట్ యూనిట్ లు,ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను పరిశీలించారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రాథమికంగా పరిశీలన (ఎఫ్.ఎల్.సి) జరిపేందుకు ఈ.సీ.ఐ.ఎల్ కు చెందిన 17 మంది సాంకేతిక నిపుణుల బృందం జిల్లాకు చేరుకుంది.ఈ బృందం దాదాపు పది రోజుల పాటు ఇక్కడే ఉండి ఈ.వీ.ఎంల పనితీరును క్షుణ్ణంగా పరి శీలించ నున్నారు.ఈ నేపథ్యంలో కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ వీ ఎం గోడౌన్ ను తెరిపించారు. స్థానికంగా గల 2916 బ్యాలెట్ యూనిట్లు, 1752 కంట్రోల్ యూనిట్లు, 2373 వీ.వీ.ప్యాట్‌లను పరిశీలిస్తుందని ఎన్నికల విభా గం అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ ప్రక్రియ కొనసాగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, నిబంధనలు తుచ తప్పకుండా పాటించాలన్నారు.ఈవీఎంలు,బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు చిత్రా మిశ్రా,పి.యాదిరెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి కృష్ణవేణి,ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రాజాగౌడ్,వినోద్ కుమార్,భుజంగరావు,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్,సాత్విక్,సంతోష్, విజయేందర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# విద్యాభివృద్ధికి కార్మెల్ పెద్దపీట

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

కోల్ బెల్ట్ ప్రాంతంలో విద్యాభివృద్ధికి కార్మెల్ విద్యాసంస్థ పెద్దపీట వేస్తుందని, కార్మెల్ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదిగారని కార్మెల్ పాఠశాల కరస్పాంటెడ్ జెవిఆర్ రెక్స్ తెలిపారు. సోమవారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఫిబ్రవరి 6న పాఠశాల 60వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వేడుకలకు రాష్ట్రమంత్రి, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ దనసరి అనసూర్య (సీతక్క) తో పాటు చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి ఓదెలు, అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి కారకులైన ఫాదర్ థామస్ విలియం తోపాటు పలువురు బిషప్ లు హాజరవుతున్నారన్నారు. 1963లో స్థానిక ప్రజల సహకారంతో నిర్మాణమైన పాఠశాల నేడు అంచెలంచెలుగా ఎదిగి, 60 సంవత్సరాల కాలంలో ఎంతో అభివృద్ధి సాధించిందని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ఏకైక లక్ష్యంగా, క్రమశిక్షణతో నాణ్యమైన విద్యాబోధన అందించడంలో కార్మెల్ యాజమాన్యం ముందుందని, పాఠశాల ఈ స్థాయికి చేరుకోవడానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అందించిన సహకారం, విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం వల్ల సాధ్యమైందని వివరించారు. ఫీజుల కంటే విద్య ప్రమాణాలకు కార్మెల్ యాజమాన్యం ప్రాధాన్య ఇస్తుందని, పాఠశాల అధ్యాపకులు అంకితభావంతో పనిచేయడంతో అద్భుత ఫలితాలు సాధించడం



జరుగుతుందని తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా అన్ని సౌకర్యాలతో పాఠశాల ఆధునికరించడం జరిగిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు జూనియర్ కళాశాలను సైతం ఏర్పాటు చేసి, నాణ్యమైన విద్య బోధన అందిస్తూ, ఉన్నత విద్య వ్యాప్తికి విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజల సహకారం మరువలేనిదనన్నారు. పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు పాఠశాల పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ చిత్రమిశ్రా**

**ప్రజావాణికి 97 ఫిర్యాదులు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 97 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం. మకరందు, డీపీఓ జయసుధలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నా తెలంగాణ కోటి రతనాల వీణ అనే నినాదం జిల్లా జైలులోనే పురుడు పోసుకుంది

**ప్రముఖ కవి, పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఘనపురం దేవేందర్**

**నిజామాబాద్ ఖిల్లా జైలును సందర్శించిన గూపన్పల్లి విద్యార్థులు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ పోరాటానికి ఊపిరిలూదిన "నా తెలంగాణ కోటి రత్నాల వీణ" అనే నినాదం నిజామాబాద్ జిల్లా జైలులో పురుడు పోసుకుందని, దాశరథి సాహిత్య జీవితంలో ఎంతో కీర్తిని తీసుకువచ్చిన "అగ్నిధార" కావ్యం నిజామాబాద్ జిల్లా ఖిల్లా జైలులో రూపుదిద్దుకుందని గూపన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు ప్రముఖ కవి ఘనపురం దేవేందర్ అన్నారు. పాఠశాల లోని పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులు నిజామాబాద్ నగరంలోని ఖిల్లా జైలును సందర్శించారు. రాష్ట్ర కూట రాజులు కట్టిన ఖిల్లా, రఘునాథుడు నిర్మించిన రామాలయం మహాకవి దాశరథి వట్టి కోట ఆల్వార్ స్వామిలు నిర్బంధించబడ్డ ఖిల్లా జైల్లోని 8వ బారాకును, ఉరి వేసే గది,మూలాఖత్ ప్రాంతం, దీప స్థంభం, ధ్యానశాల, చారిత్రాత్మకమైన బొడ్డెమ్మ చెరువు, అధునాతనంగా నిర్మించబడ్డ ట్యాంకుబండును సందర్శించారు. చరిత్రకారుడు కంకణాల రాజేశ్వర్, ఖిల్లా కమిటీ సభ్యుడు శంకర్ విద్యార్థులకు అనేక విశేషాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఘనపురం దేవేందర్, కే. మంజులత, శ్రీరామ లక్ష్మణ్, విద్యార్థులు ప్రియాంక, మేఘన, తంజీలా బేగం, వైశాలి, కావేరి, అక్షయ, స్టీవెన్, ప్రవీణ్, రామ్ చరణ్, అభినయ్, కార్తీక్, నాగభూషణం, లోకేశ్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పేషంట్ కేర్, శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ రాహుల్, ఆర్ఎంఓ రహీంలు పాల్గొన్నారు. సమావేశంలో ప్రధానంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా సానిటేషన్, పేషంట్ కేర్ , సెక్యూరిటీ సిబ్బంది జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి,ఐపి లు పెరగడంతో ఉన్న సిబ్బంది సరిపోడం లేదని సిబ్బంది సంఖ్యను పెంచాలని కోరారు. అంతేగాక ప్రభుత్వం నుంచి రావాల్సిన వేతనాలు,సెలవులను జీవో 60 ప్రకారం వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్, ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్, కార్మికులు ఉన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అంత్యక్రియలకు ఆర్థిక స్తోమత లేని ఆ కుటుంబానికి సహకారం అందిస్తూ ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అంత్య క్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటు కున్నారు. నిజామాబాద్ నగరంలోని గౌతం నగరానికి చెందిన పవన్ అనే యువకుడు మర ణించడంతో అంత్య క్రియలు చేసే ఆర్థిక స్తోమత ఆ కుంటుంబానికి లేదని 3వ ఠాణా ఎస్.ఐ ప్రవీణ్ ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థను కోరారు.ఆ అంత్యక్రియలను దుబ్బ రోడ్డులోని సార్వజనిక్ స్మశాన వాటికలో ఇందూరు యువత ఆధ్వర్యంలో నిర్వ హించారు.3వ ఠాణా ఎస్.ఐ ప్రవీణ్ దగ్గరుండి మానవత్వం చాటుకున్నారు.ఈ కార్య క్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా అధ్యక్షుడు మద్దు కూరి సాయి బాబు,ఈ.సి మెంబర్ కాసుల సాయి తేజ,గౌరవ అధ్యక్షుడు మద్ది గంగాధర్,3వ ఠాణా పోలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజయసాయి పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ కార్యక్రమం

**విద్యార్థుల్లో శాస్త్రీయ సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఉపయోగపడుతుంది...**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




శ్రీ విజయసాయి ఉన్నత పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ వార్షి కోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సోమ వారం నిర్వహించిన కార్యక్రమాన్ని మండల విద్యాధికారి నాగ్ నాథ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యా ర్థులు తమ నూతన ఆలోచనలతో ఇన్నోవేంటర్స్, ఇన్నో వేటర్స్, హర్సి స్నైర్గ్, స్టీఫెన్ వేవెజెన్స్, సి.వి.రామన్, మైక్రో మైండ్స్, న్యూటన్ టెక్నాలజీ, ఐడియాస్ డెవలపర్స్, ఎ.పి.జె.అబ్దుల్ కలాం, పారెట్ డస్ట్ బిన్, స్మోక్ డిటెక్టర్ వంటి తాము తయారు చేసిన సుమారు పద్దెనిమిది అంశాలను విద్యార్థులు ప్రదర్శించారు.విద్యాధికారి నాగ్ నాథ్ ను సన్మానించి వీక్షించడానికి వచ్చిన విద్యార్థులకు డిక్షనరీలను అందజేశారు.ఈ కార్యక్రమాన్ని పట్టణంలోని ప్రభత్వ పాఠశాలల విద్యార్థులు సైన్స్ విభాగానికి చెందిన ఉపాధ్యాయులు తిలకించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్ ఆసక్తిగా ప్రదర్శలను తిలకించి విద్యార్థులను ప్రశ్నలు వేసి అడిగి తెలుసు కున్నారు.సాంకేతికంగా మనం చాలా అభివృద్ధిని సాధించామని,ఇంకా అనేక రకాల నూతన ఆవిష్కరణలు చేసి ప్రపంచములోనే అగ్రస్థానములో నిలవాలని సూచించారు. విద్యా ర్థుల్లో శాస్త్రీయ సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఉ పయోగ పడుతుందని అన్నారు.పాఠశాల ప్రిన్సిపల్ డా.ఎస్. కృష్ణ మోహన్ మాట్లాడుతూ నూతన ఆలోచనలకు,ఆవి ష్కరణలకు విద్యార్థులకు వెన్నుతట్టి ఉ ంటామన్నారు.ఈ కార్య క్రమంలో పాఠశాలల సామాన్య శాస్త్ర విభాగం ఉపాధ్యాయులు, పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా ఫుట్బాల్ టోర్నీలో నిర్వీ వీరోనిక ప్రతిభ

**స్కూల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక నగదు బహుమతి, ఘనసన్మానం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఖేలో ఇండియా రాష్ట్రస్థాయి ఫుట్బాల్ ఛాంపియన్షిప్ లో కే. నిర్వీ వెరోనిక అద్భుత ప్రతిభను ప్రదర్శించింది. ఇటీవల నిజామాబాద్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్, కేర్ ఫుట్బాల్ అకాడమీ, డి ఎఫ్ ఆర్ సి, ఉమెన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన బాలికల ఫుట్బాల్ టోర్నీలో జిల్లా జట్టు ద్వితీయ స్థానం సాధించి రన్నరప్ గా నిలిచింది. అయితే జిల్లా కేంద్రంలోని బ్లూమింగ్ బర్డ్స్ స్కూల్లో చదువుతున్న వేరోనికా జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించి అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి తనదైన శైలిలో జట్టు విజయానికి పాటుపడింది. పాఠశాలలో చదువుతూ విద్యార్థి దశలోనే ఫుట్బాల్ క్రీడను ఎంచుకొని అందులో రాణించడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ ప్రసన్న కుమారి ఆమెను ప్రత్యేకంగా అభినందిస్తూ నగదు ప్రోత్సాహక బహుమతిని, సిల్వర్ మెడల్, ట్రోఫీని బహుకరించారు. ఈ సందర్భంగా ఆమె




మాట్లాడుతూ ఇదే స్పూర్తితో భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదల,అంకితభావం,ఏకాగ్రత,అలుపెరుగని కటోర సాధన తోనే అనుకున్న లక్ష్యం సాధ్యమవుతుందని అన్నారు.ఆ దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు.క్రీడలతోపాటు చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్పెషల్ ఆఫీసర్‌కు బాధ్యతలు అప్పజెప్పిన సర్పంచ్

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



మాక్లూర్ మండల మామిడిపల్లి గ్రామ సర్పంచ్ 5 సంవత్సరాలు పదవి కాలం ముగి యడముతో,ఆ గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా తోపారం శ్రీనివాస్ సోమవారం బాధ్య తలు చేపట్టారు. ఈ సంద ర్భముగా సర్పంచ్ మల్లారెడ్డి, ఆయనకు బాధ్యతలు అప్ప జెప్పారు. ఈ సందర్భముగా స్పెషల్ ఆఫీసర్ మాట్లా డుతూ, సర్పంచ్ సూచ నలు తమకు అవ సరమని ఈ గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అవసరమని అన్నారు.అలాగే సర్పంచ్,మిడిపల్లి గ్రామ పంచాయతీ సెక్రెట్రి అరుణ్ ను,వార్డు మెంబర్లను,షాలువాలతో పూలమాలలు వేసి సన్మానించారు. గ్రామస్తులు, వీడీసీ, వార్డు మెంబర్లు,తన పరిపాలనలో గ్రామ అభివృద్ధికినాతో చేదోడు వాదోడుగా యుండి,తోడ్పాటు అందించారని,వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.కార్యక్రమములో ఎంపిటీసీ, ఎంపిటీల సంఘం అధ్యక్షులు మంతెన సత్యనారాయణ, గంగాధర్ గౌడ్, గోవర్ధన్, గణపతి, రవి, డి సి గంగాధర్, అశోక్, మోహన్, ఒడ్డెన్న,శ్రీధర్, నవీన్, గంగరెడ్డి సత్తి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 06-02-2024



# కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండాకడదాం



జిల్లా సదస్సులో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు.

టైమ్స్ ఆఫ్ వార్త ఖమ్మం

ఈనెల 16వ తేదీన జరుగుతున్న దేశవ్యాప్త పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్ కార్యక్రమంతో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని అఖిలపక్ష కార్మిక సంఘ నాయకులు కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. మంచి కంటి భవన్ లో జరిగిన ఖమ్మం జిల్లా అఖిలపక్ష కార్మిక సంఘాల సదస్సు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, ఐఎన్టియూసి జిల్లా నాయకులు నరేష్ నాయుడు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు తుమ్మా విష్ణు,ఇఫ్ట్ జిల్లా అధ్యక్షులు వెంకట రెడ్డి బిఆర్టియూ జిల్లా అధ్యక్షులు ఎం దడి. వై పాషా, ఇఫ్ట్ జిల్లా కార్యదర్శి వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సు కు ముఖ్య అతిధి లుగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎ జలీల్ ఖాన్,సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వర్లు, ఇఫ్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం, బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి పాలవంచ కృష్ణ, ఇఫ్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్ లు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారానికొచ్చి 10 సంవత్సరాలు పూర్తైనా రైతాంగ, కార్మికవర్గ, ప్రజల సమస్యలనుపరిష్కరించలేదన్నారు. భారత్ వెలిగిపోతుందని,అచ్చాదిన్ ఆయేగా, విశ్వగురు, ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలిచ్చినా ఏమీ ఒరగలేదన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీనిచ్చారని, నేడు ఉద్యోగ కల్పన పడిపోయి,నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రామికుల నిజ వేతనాలు 20 శాతం తగ్గిపోయి ప్రపంచంలోని 125 దేశాల్లో ఆకలిలో భారత్ 111వ స్థానంలో ఉందన్నారు. మానవాభివృద్ధిలో 191 దేశాల్లో ఇండియా 132వ స్థానంలో ఉందని,హ్యాపీనెస్ ఇండెక్స్ ప్రకారం సంతోష జీవన సూచీ 2023 ప్రకారం 180 దేశాల్లో భారత్ 160 స్థానంలో ఉందన్నారు. బిజెపి నరేంద్రమోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్టస్థాయికి చేరాయిని,2023లో పాలకులు కార్పొరేట్లకు 2.14 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేశారన్నారు. 2019 - 2022 మధ్యకాలంలో 1 శాతంగా ఉన్న బడా కార్పోరేట్ల వాస్తవ ఆదాయం 30 శాతం వృద్ధి చెందగా, పేదల వాస్తవ ఆదాయం 11 శాతం పడిపోయిందని,ధరలను నియంత్రిస్తామని వాగ్ధానం చేసిన బిజెపి ప్రభుత్వ హయాంలోనే ధరలు కనీవినీ ఎరుగని రీతిలో 30 నుండి 56 శాతం వరకు పెరిగాయని వారు తెలిపారు. స్విస్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదవారి బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తామన్న మాటను మర్చిపోయారన్నారు. మోడీ విధానాల వల్ల మధ్య తరగతి ప్రజల జీవితాలు అతుకుల బతుకులుగా భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లౌకికవాదాన్ని తారుమారు చేస్తూ నాలుగు అగ్రకులాల ఆధిపత్యాయాన్ని చలాయించుకోవడానికి చాతూర్ వర్ణ వ్యవస్థను అమలులోకి తెచ్చి అంటరానితనాన్ని పెంచి పోషించాలని కుట్రలో భాగంగా హిందూ రాజ్యస్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన ఎజెండాను ముందుకు తీసుకెళ్తుందని వారు విమర్శించారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, పేదరికం, ఆకలి మొదలైన కీలక అంశాలను ప్రజల దృష్టి నుండి మరల్చడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని మతతత్వ శక్తులు ఇప్పుడు రామాలయ ప్రారంభోత్సవం, అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ముందుకు తెచ్చాయని, ఈ కార్యక్రమాన్ని ఒక మతం వారు జరుపుకునే కార్యక్రమంగా కాకుండా, ఇతరుల మనోభావాలను దెబ్బతీస్తున్నదని వారు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ నరసింహారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. జి. క్లెమెంట్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ శివరామకృష్ణ, ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, ఐ ఎన్ టి ఎస్ ఏ నాయకులు విప్లవకుమార్, సూరిబాబు, జయరాజు, గాడిరు బాబు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రమ్య, జిల్లా ఉపేందర్, శీలం నరసింహ రావు, తిరుమలా చారి, సర్వేశ్వరరావు, చంద్రశేఖర్ ఇఫ్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య , జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్, జిల్లా నాయకులు ఎస్.కె లాల్మియా, రాందాస్ గోస్ పుల్లయ్య ఏ శరత్ కంకణాల శ్రీనివాస్, వీరబోయిన వెంకన్న, బిఆర్టియూ నాయకులు సెల్వరాజ్, ఇఫ్ట్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్కే సుబహాన్జిల్లా నాయకులు బోడ నాగేశ్వరరావు గుగులోతు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ బాక్సింగ్ లో క్వార్టర్ ఫైనల్స్ కు చేరిన నిఖత్ జరీన్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఇంటర్నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన స్టార్ బాక్సర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత నిఖత్ జరీన్ క్వాటర్ ఫైనల్స్ కు చేరుకుంది. బల్గేరియాలోని సోఫియా సిటీలో జరుగుతున్న 75వ స్ట్రాండ్జా ఇంటర్నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో 50 కేజీల కేటగిరిలో తలపడుతుంది. అయితే మంగోలియన్ ప్రత్యర్థి పై 3-2 పాయిట్ల తేడాతో విజయం సాధించి శుభారంభం పలికింది. దీంతో తర్వాత జరిగే మ్యాచ్లో ఈనెల 8న ఫ్రాన్స్ దేశ ప్రత్యర్థి ఖదిరి వసిల్లా తో తెలపడనుంది.

## కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేస్తా

### అసెంబ్లీ యువజన కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ గా రవిందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

రాబోయే పార్లమెంటు ఎన్నికలలో భాగంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నుండి నిజామాబాద్ పార్లమెంటులోని బోధన్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ గా దొడ్ల రవీందర్ రెడ్డిని నియమించడం జరిగింది.తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు గాను నిజామాబాద్ పార్లమెంటులో పోటీచేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని దొడ్ల రవిందర్ రెడ్డి పేర్కొన్నారు. బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ తీసుకొచ్చి గెలుపే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ పని చేస్తుందన్నారు.ఈ నియామకానికి సహకరించిన టిపిసిసి అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ కోశాధికారి, మాజీ మంత్రి, బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## స్టేట్ ఫైర్ ఆఫీసర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా నర్సింగరావు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర ఫైర్ ఆఫీసర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన పూలోల్ల నర్సింగరావు ఎన్నికయ్యారు. హైదరాబాదులోని నాగోల్ లో గల శుభం హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ఫైర్ ఆఫీసర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా రెండు సంవత్సరాల పదవి కాలం కోసం గాను రాష్ట్ర అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. పోలింగ్ పద్ధతిలో జరిగిన ఈ ఎన్నికల్లో బాసర జోన్ తరఫున నిజామాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నర్సింగరావు జాయింట్ సెక్రటరీగా బరిలో దిగారు. రాష్ట్ర కార్యవర్గంలో ఇద్దరు జాయింట్ సెక్రటరీలను ఎన్నుకోవాల్సి ఉండగా ఈ బరిలో ముగ్గురు పోటీపడ్డారు. మొత్తం 67 ఓట్లకు గాను అందులో నుంచి ఒక ఓటు చెల్లలేదు. పోల్ అయిన 66 ఓట్లలో నర్సింగరావు 22 ఓట్లు సాధించి గెలుపొందారు. రాష్ట్ర సంఘంలో జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైన నర్సింగ్ రావుకు ఎన్నికల అధికారులు నియామక పత్రాన్ని అందజేశారు. ఇదిలా ఉండగా 1986 సంవత్సరంలో అగ్నిమాపక శాఖలో ఉద్యోగంలో చేరిన నర్సింగరావు 2007 సంవత్సరం నుంచి 2010 సంవత్సరం వరకు నిజామాబాద్ జిల్లా ఫైర్ మెన్ అసోసియేషన్ అధ్యక్షునిగా వ్యవహరించడమే కాకుండా రాష్ట్ర అసోసియేషన్ లో వైస్ ప్రెసిడెంట్ గానూ వ్యవహరించడం గమనార్హం. ఈ సందర్భంగా నిజామాబాద్ డిఎఫ్ఓ మురళీ మనోహర్ రెడ్డి, ఏడిఎఫ్ఓ భాను ప్రతాప్, నిజామాబాద్ జిల్లా అగ్నిమాపక శాఖ సిబ్బంది తదితరులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజావాణిలో వినతులు వెంటనే పరిష్కారం చేయాలి. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.



మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

ప్రజావాణిలో ప్రజలు అందించిన ధరఖాస్తులలోని సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సవ్ టొప్పో తో కలిసి ప్రజల నుండి వినతులను స్వీకరించారు ఈ సందర్భంగా తుర్కారు మండలానికి చెందిన ఎం.డి చాందిని సుల్తానా ఆన్ లైన్ గేముల ద్వారా తన బ్యాంకు ఖాతాలోని డబ్బులు పోయాయాని న్యాయం చేసి తిరిగి తనకు డబ్బులను ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.మహబూబాబాద్ పట్టణం నందినగర్ కాలనీవాసులు తమ కాలనీలో కొన్ని సంస్థల వారు సెల్ టవర్ నిర్మించుట తలెపెట్టినారని తమ పిల్లల ఆరోగ్యాలను పరిగణలోకి తీసుకుని ఎటువంటి సెల్ టవర్ నిర్మాణం కొరకు పర్మిషన్ ఇవ్వరాదని కోరారు.అనంతరం గ్రామానికి చెందిన గుండ్ల శ్రీధర్ తనకు అకస్మాత్తుగా జరిగిన ప్రమాదంలో తన కాలు విరిగి పనులు చేసుకోనుటకు ఇబ్బందిగా ఉన్నదని సదరం లో వైకల్య ధ్రువీకరణ పత్రం అందజేసి తన కుంటుంబానికి అండగా నిలవాలనికోరారు.కేసముద్రం మండలం ప్రజలు మండలంలోని అర్పణ పల్లి గ్రామ శివారులో మన్నికుంట చెరువు కబ్జా చేసి తవ్వకాలు చేస్తున్న సద్గురు స్టోన్ క్రషర్ మిల్లుపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో (135)దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు పరిష్కారానికి ఆదేశించారు.ఈ ప్రజావాణిలో జెడ్పి సీ.ఈ.ఓ రమాదేవి,సిపిఓ సుబ్బారావు,జిల్లా అధికారులు,మండల అధికారులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ కు మతిభ్రమించింది

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-



పదవి పోయినన బాధలో బిఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కు మతిభ్రమించిందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ ఆరోపించారు. సోమవారం ఆయన ఫోన్ ద్వారా విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం ఇది సరైన పద్ధతి కాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కసారి కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిస్తే బాల్క సుమన్ ఇంటి నుండి బయటకు రాలేడన్నారు.ప్రజాస్వామ్యంలో ఉన్నప్పుడు ఎలా మాట్లాడాలో నేర్చుకోవాల్సిందిగా బాల్క సుమన్ కు సూచించారు.ఇలాంటివి ఇంకొకసారి మాట్లాడితే సుమన్ కు తగిన గుణపాఠం చెబుతామని తెలిపారు.

## కిలారు ని సన్మానించిన జిల్లా జడ్జి

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ఖమ్మం జిల్లా కోర్టు లో 40 సం.రాలు గా సేవలందిచిన సీనియర్ లాయర్ కిలారు బాబ్జీ ని జిల్లా జడ్జి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు పాలొగోన్నారు.




## 100 పడకల ఆసుపత్రికి భవనానికి భూమి పూజ

### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్

### నియోజకవర్గంలో వంద పడకల ఆస్పత్రి కళ నెరవేరింది

### ప్రజలకు 24 గంటలు వైద్య సౌకర్యం

### ప్రతి విభాగానికి ఒక వైద్య నిపుణుడి నియామకం




టైమ్స్ అఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి భవనానికి శంకుస్థాపన చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ తదనంతరం మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల కల సహకారమైన వేళ నాడు నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానకు అంటే నేడు పోదాం పద బిడ్డ సర్కార్ దవాఖానికి అంటున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల దశ మారింది 24 గంటలు ప్రభుత్వ డాక్టర్లు మెరుగైన సేవలు చేస్తూ అందుబాటులో ఉంటారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యకు, వైద్యకు ముందడుగు వేశారన్నారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా వైద్య రంగాన్ని పటిష్టం చేసింది ఆరోగ్యమే మనకు అన్నింటిని మించిన సంపద నమ్మిన రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఉంటే మరింతగా అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు ఆసుపత్రి ద్వారా ప్రజలకు సత్వర వైద్యం సేవలందించే సామర్థ్యం పెంచడం ద్వారా వైద్య సేవలు సులభతరం అవుతుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. సమీప,దూర ప్రాంత ప్రజలకు నయా పైసా ఖర్చు లేకుండా అన్ని రకాల వైద్య సేవలు అందనున్నాయి.నిరుపేదలకు హాస్పిటల్ పై పెరిగిన భరోసా. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగేంద్రరావు, ఎమ్మార్వో యాదగిరి రెడ్డి ఎంపీడీవో భీమ్ సింగ్,ఎంపీపీ కవిత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం, మెడికల్ సూపరింటెండెంట్ నిర్మర్ , డాక్టర్లు, సముద్రాల సూరి, యాదగిరి,సోమన్న తదితరులు పాల్గొన్నారు

## రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలి

### ఏరియా జిఎం ఏ మనోహర్ కు వినతిపత్రం



టైమ్స్ అఫ్ వార్త- మందమర్రి:-

జిల్లా కేంద్రంలోని బ్లడ్ బ్యాంక్ లో రక్త విలువలు తక్కువగా ఉన్నందున సింగరేణి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్ సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ మేరకు ఏరియా జిఎం కార్యాలయంలో సోమవారం ఏరియా జిఎం ఏ మనోహర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ లో రక్తనిల్వలు తగ్గినాయని, రక్తదాన శిబిరాలు నిర్వహించి, తలసేమియ వ్యాధిగ్రస్తుల ప్రాణాలను కాపాడాలని కోరారు.ఈసందర్భంగా జిఎం ఏ మనోహర్ సానుకూలంగా స్పందిస్తూ, ఏరియాలోని వృత్తి శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న అప్రెంటిస్ లతో రెండు రోజుల్లో రక్త దాన శిబిరాలు నిర్వహించి, తలసేమియా వ్యాధిగ్రస్తులకు అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
06-02-2024
4

## ఎమ్మార్పీఎస్ తెలంగాణ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జిగా వంగాల వెంకన్న మాదిగనియామకం



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ పిలుపుమేరకు తుంగతుర్తి లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సమావేశానికి రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు చింతాబాబు మాదిగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లేటి లక్ష్మణ్ మాదిగ హాజరై వంగాల వెంకన్నకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .మేడి పాపన్న నాయకత్వంలో గ్రామ గ్రామాన , మండల కమిటీలు పునర్నిర్మాణ కోసం పాపన్నహొ నాయకత్వం బలోపేతం చేస్తూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డిహొప్పు చెప్పు వృత్తిదారుల కు 5000 పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఏబిసిడి వర్గీకరణ సాధన కోసమే మేడి పాపన్నహొయకత్వం లో మాదిగ లు ఏకమై మరో యుద్ధానికి సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య మాదిగ ,రాష్ట్ర సీనియర్ నాయకులు మరికంటి అంబేద్కర్ , పడిదెల రవికుమార్ , జిల్లా నాయకులు పోతరాజు వెంకన్నహొమాదిగ , తడకమళ్ళ వెంకన్న మాదిగ , కిరణ్ రమేష్ రాంబాబు , బొంకూరి శ్రీనివాస్ , ఆకారపు రాములు , తారకమల్ల సైదులు , రవి , మహేష్ , తడక మల్ల నాగరాజు, తడకమళ్ళ నవీన్హొదితరులు పాల్గొన్నారు

## కేజీ కేఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన

### ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామ్ చంద్రు నాయక్

### మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

గీత కార్మికుల కోసం కల్లుగీత కార్మిక సంఘం చేస్తున్న కృషి అభినందనీయమని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామ్ చంద్రు నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని దాశరధి సెంటర్లో కేజీ కేఎస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గాడిపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్, గునగంటి కమలాకర్ , గాడిపెల్లి శ్రీశైలం,గునగంటి మోహన్ మరియు కాంగ్రెస్ నాయకులతో కలిసి కల్లుగీతా కార్మిక సంఘం నూతన క్యాలెండర్ ని ఆవి ష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వాయి పాపన్న జీవన చిత్రాలను, గీత వృత్తిని ప్రతిబింబించే విధంగా కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ రూపొందించడం చాలా బాగుందని అన్నారు.గీతా కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం తప్ప కుండా కృషి చేస్తుందని తెలిపారు. సంఘం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గాడిపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.కల్లుగీతా కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని గీతా కార్మికులు ప్రమాదాల గురికాకుండా సేఫ్టీమోకులు ప్రభుత్వం అందజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు మండల అధ్యక్ష కార్యదర్శులు మండల శ్రీనివాస్,గంధసరి వెంకన్న, జయ్యారం సొసైటీ అధ్యక్ష కార్య దర్శులు గునిగంటి వెంకన్న,వెంకన్న,బంటు ఉపేందర్,రాజు,గాడిపెల్లి సత్య నారా యణ, గాడిపెల్లి శ్రీనివాస్ గౌడ్,మండల క్రిష్ణా, గాడిపెల్లి శ్రీనివాస్ (సమర్ధ) సతీష్, అనిల్, గందసిరి శ్రీపాల్,కాషయ్య,సూదగాని నగేష్,జీవన్ కుమార్,నాయకులు పాల్గొన్నారు.

## సరైన నిర్ణయాలతో ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చును

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-





ఏదైనా అనుకోని ప్రమాదం(విపత్తు) సంభవించినప్పుడు సరైన సమయంలో, సరైన నిర్ణయాలతో ప్రమాద తీవ్రతను చాలా వరకు తగ్గించవచ్చునని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్డిఆర్ఎఫ్) 10వ బెటాలియన్ టీం కెప్టెన్ బిటెన్ సింగ్ తెలిపారు.పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల(మోడల్ స్కూల్)లో ఎన్డిఆర్ఎఫ్ బెటాలియన్ ఆధ్వర్యంలో సోమవారం బెటాలియన్ టీం కెప్టెన్ బిటెన్ సింగ్,15 మంది ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది పాఠశాల విద్యార్థులకు కొన్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా మనల్ని మనం కాపాడుకుంటూ, ఇతరులకు ఎలా సహాయం చేయాలని, ఎటువంటి ప్రథమ చికిత్స అందించాలనే అంశాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహశీల్దార్ చంద్రశేఖర్, మండల విద్యాశాఖ అధికారి జాడి పోచయ్య, జిల్లా సెక్టోరియల్ అధికారి సత్యనారాయణ మూర్తిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విపత్తుల అనగా తుఫానులు, వరదలు, భూకంపాలు, అగ్ని ప్రమాదాలు ఇలాంటివి సంభవించినప్పుడు మనల్ని మనం కాపాడుకోవడం తోపాటు మన చుట్టూ ఉన్నా వారని ఎలా కాపాడుకోవాలి, ఎటువంటి ప్రధమ చికిత్స చేయాలి అనే అంశాలపై విద్యార్థులకు ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది చక్కగా వివరించారన్నారు.విద్యార్థులను ఇటువంటి మంచి కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తూ, వారికి అర్థమయ్యే విధంగా ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది వివరించిన తీరు చాలా బాగుందని తెలిపారు.ఎదైనా అనుకొని ప్రమాదం జరిగినప్పుడు ఎవరు భయాందోళనలకు గురి కాకుండా, సమయస్ఫూర్తితో,సరైన జ్ఞానంతో, ధైర్యంగా ప్రమాదాన్ని ఎదుర్కోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జయకృష్ణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం

### 12న నేషనల్ డివార్మింగ్ డే

### జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యమని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 12వ తేదీన చేపట్టే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం (నేషనల్ డివార్మింగ్ డే) పై సోమవారం వైద్య ఆరోగ్య, విద్య, సాంఘిక సంక్షేమం, మున్సిపల్, మహిళ శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమం, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల అధికారులతో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 01- నుంచి 19 సంవత్సరాల లోపు బాల బాలికలకు నులిపురుగుల నివారణ మందు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని అన్నారు. చిన్నారులలో అనారోగ్య సమస్యలకు కారణమవుతున్న నులిపురుగులను నివారించి ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 12వ తేదీన నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించనుందన్నారు. ప్రతి సంవత్సరం రెండు విడతలుగా, ఫిబ్రవరి, ఆగస్టు మాసాల్లో చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి చిన్నారికి నులిపురుగుల నివారణ అల్బెండజోల్ మాత్రను తప్పక వేయించాలన్నారు. జిల్లాలో సుమారు 2 లక్షల 80 వేల 579 మంది 01-19 సంవత్సరాల వారు ఉన్నట్లు, వీరందరికి నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలు సరఫరా చేయాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. పంపిణీ చేసిన మాత్రలను చిన్నారులకు అందజేసేందుకు ప్రణాళికను రూపొందించి అమలు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, జూనియర్ కళాశాల, ఐటిఐ, పాలిటెక్నిక్, కళాశాలల్లోని విద్యార్థులతోపాటు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందించాలన్నారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి అక్కడ విద్యార్థులందరకు అల్బెండజోల్ మాత్రలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అల్బెండజోల్ మాత్ర మూలంగా నులిపురుగుల నుండి ఏవిధమైన రక్షణ కలుగుతుంది, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. నులిపురుగుల నిర్మూలనతో రక్తహీనత నియంత్రణ, పోషకాల గ్రాహ్యతను మెరుగుపరచే ప్రయోజనాలు కలుగుతాయన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 1 నుండి 2 సంవత్సరాల చిన్నారులకు సగం మాత్ర ను పొడిచేసి సులభంగా మింగగలిగేలా సురక్షితమైన నీరు కలిపి ఇవ్వాలన్నారు. 2 నుండి 19 సంవత్సరాల వయస్సు వారికి ఒక మాత్ర చొప్పున పంపిణీ చేసి వినియోగించేలా పర్యవేక్షణ చేయాలన్నారు. మాత్ర వేసుకొనని వారిని గుర్తించి ఈనెల 19వ తేదీన మాప్ ఆప్ రోజున వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. పారిశుద్ధ్య వాహనాలు, టాం టాం ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. గ్రామసభల్లో ఎజెండాగా నులిపురుగుల నివారణ గురించి అవగాహన కల్పించాలన్నారు. బడి బయట పిల్లలు, వలస కార్మికుల కుటుంబాల పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజాప్రతినిధులను ఆహ్వానించి, కార్యక్రమ నిర్వహణలో భాగస్వామ్యం చేయాలన్నారు. వంద శాతం పిల్లలకు మాత్రలు అందజేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. డి. రాములు నాయక్, డిసిహెచ్ఎస్ డా. వెంకటేశ్వర్లు, జెడ్పి సిఇఓ అప్పారావు, డిఆర్డీవో విద్యాచందన, జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సైదులు, డిఐఓ డా. ప్రమీల, మైనారిటీ శాఖ ఆర్సీఓ ఎం.జె. అరుణకుమారి, బిసి సంక్షేమ శాఖ ఆర్సీఓ టి. అంజలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు

### జిల్లా కలెక్టర్ గౌతమ్

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తులు సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో "గ్రీవెన్స్ డే"లో పలు సమస్యలకు సంబంధించి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి తగు చర్య నిమిత్తం సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పరిష్కార స్వభావం కలిగిన భూ సమస్యలను జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కారించారు. ముదిగొండ మండలం ఖానాపురం గ్రామంకు చెందిన జాలాది శ్రీను తనకు, సర్వేనెం.11/7లో విస్తీర్ణం 0%--%30 కుంటలు మిస్సింగ్ సర్వేనెం. వున్నందున దరఖాస్తు చేయగా, దరఖాస్తు దారుడ ఇపిపిబి పొందియున్నందున దరఖాస్తును సోమవారం నాడు ఆమోదించి, తక్షణ పరిష్కారం గావించన్కెనది. ఖమ్మం నగరంకు మామిళ్ళగూడెంకు చెందిన ఓగిరాల వెంకటసుబ్బారావు తనకు కల్లూరు మండలం, ముచ్చవరం రెవెన్యూ గ్రామ పంచాయితీ విశ్వనాధపురంలో సర్వేనెం.291/ఇ/1, 292/ఈ/1 నందు రెండు ఎకరముల వ్యవసాయ భూమికలదని, పడమర వైపున ఉన్నటువంటి డొంకమార్గం ఆక్రమణకు గురయినదని, అట్టి డొంకను సర్వే చేయించి ఆక్రమణలను తొలగించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం సర్వేల్యాండ్ రికార్డ్స్ ఏడిని ఆదేశించారు. వేంసూరు మండలం వేంసూరు గ్రామ రెవెన్యూలో సర్వేనెం.271/అ/ఆ/1/2 నందు 0%--%1850 కుంటల భూమి కలదని అట్టి భూమి ప్రక్కనుండి జాతీయ రహదారి వెళ్తున్నదని, ఆ క్రమంలో తన భూమిని 0%--%1550 కుంటలుగా తగ్గించినారని అట్టి విస్తీర్ణంను తిరిగి నమోదు చేయించగలరని సమర్పించిన దరఖాస్తును వేంసూరు తహశీల్దారును తగు చర్య నిమిత్తం ఆదేశించినారు. ఖమ్మం నగరం 1వ డివిజన్ కైకొండాయిగూడెంకు చెందిన నిమ్మరబోయిన రాములమ్మ తన భర్త 2019లో చనిపోయినాడని తాను వితంతు పింఛను కొరకు దరఖాస్తు చేయడం జరిగినదని, ఇప్పటి వరకు తనకు పింఛను మంజూరు కాలేదని వితంతు పింఛను మంజూరు చేయించగలరని సమర్పించిన దరఖాస్తును, తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు. కూసుమంచి మండలం జుజ్జుల్‌రావుపేట గ్రామంకు చెందిన దాట్ల నాగేశ్వరరావు తాను మదిగ కులమునకు చెందిన వికలాంగుడనని, తాను చెప్పుల షాపు కొరకు 2021 సంవత్సరంలో ఎస్సీ కార్పోరేషన్‌లో లోన్‌కు దరఖాస్తు సమర్పించడం జరిగినదని అట్టి లోన్‌ను మంజూరు చేయించగలరని సమర్పించిన దరఖాస్తును, చింతకాని మండలం తిమ్మినేనిపాలెంకు చెందిన కొమ్ము్మరవి తాను దళితబంధు పథకం క్రింద మొదటి విడతగా గేదల యూనిట్‌ను ఎంచుకోవడం జరిగినదని మంజూరు అయినవని, రెండవ విడతగా గొర్రెల యూనిట్‌ను ఎంచుకోవడం జరిగినదని అది ఇంత వరకు అందలేదని తనకు రెండవ విడతగా గొర్రెలను మంజూరు చేయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఈడి ఎస్సీ కార్పోరేషన్‌ను ఆదేశించినారు. ఖమ్మం నగరం 20 వ డివిజన్‌కు చెందిన పగిడిపల్లి నాగేశ్వరరావు తాను రజకుడినని తనకు ఉచితంగా ఇచ్చిన విద్యుత్ మీటర్‌ను ఆకారణంగా తొలగించడం జరిగినదని, అట్టి విద్యుత్ మిటరును పునరుద్దరింప చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్త విద్యుత్ శాఖ ఎస్.ఇకి సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి జి.గణేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి మోడల్ టెస్ట్ పేపర్ ఆవిష్కర




టైమ్స్ అఫ్ వార్త - మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో అఖిల భారత విద్యార్థి బ్లాక్(ఏఐఎస్బి) ఆధ్వర్యంలో 10వ తరగతి మోడల్ టెస్ట్ పేపర్లను సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి సాగర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు సంఘం ఆధ్వర్యంలో మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యారంగ సమస్యలను పరిష్కారానికి పోరాడుతూ ముందుకు వెళుతున్న ఏఐఎస్బి విద్యార్థులు చదువుల సైతం ముందుండాలని కోరుకుంటూ, జిల్లాలోని విద్యార్థులకు మోడల్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు దాగి ఉన్న సృజనాత్మకను వెలికి తీయాలనే లక్ష్యంతో ఏఐఎస్బి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మోడల్ పరీక్షల్లో జిల్లాలోని పదవ తరగతి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సాధారణ ప్రసవాలను పెంచాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



కాన్పులలో సాధారణ ప్రసవాలను పెంచేందుకు గర్భిణీ మహిళలకు ప్రసవం పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశం మందిరంలో జిల్లాలోని వైద్యశాఖ అధికారులతో శాఖ కార్యకలాపాలపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సాధారణ ప్రసవాలను పెంచేందుకు గర్భిణీ మహిళలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రతి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో 100% రిజిస్ట్రేషన్ లో నమోదయి ఉండాలని కలెక్టర్ తెలియజేశారు.క్రింది స్థాయి సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేసి పనితీరును పెంచాలన్నారు.అదేవిధంగా ఓపి పెరగాలని తద్వారా నమూనా సేకరణ పెరుగుతుందన్నారు. డాక్టర్లు అందుబాటులో ఉండాలని లక్ష్యాలు రూపొందించుకొని నిరంతరం పర్యవేక్షించాలన్నారు.కొత్తగూడ గంగారం వంటి ఏజెన్సీ మండలాలలో తప్పనిసరిగా పర్యటించి పిఎస్సీల పనితీరును పరిశీలిస్తామన్నారు.టీబీ టెస్ట్ లు పెంచాలని తగ్గించేందుకు కృషి చేస్తూ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. సర్వేకల్ క్యాన్సర్ నిరోధించేందుకు మహిళలతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.24 గంటలు పని చేసే పది సబ్ సెంటర్లు బయ్యారం, ముల్కనూరు, డోర్నకల్, కంబాలపల్లి, కోమట్ల గూడెం, కొత్తగూడ, దంతాలపల్లి, తొర్రూరు, నెల్లికుదురు, మరిపెడ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.ప్రభుత్వ వైద్యం పట్ల నిరుపేదల్లో నమ్మకం పెరిగేలా వైద్య సిబ్బంది అంకితభావంతో పని చేయాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి అంబరీష, ఉప వైద్య శాఖ అధికారులు మురళీధర్, డాక్టర్లు బిందు శ్రీ, సుధీర్ రెడ్డి, సిఎస్సి పిహెచ్సిల డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (06-02-24)fffR_times of varha main (13-2).qxd 2/6/2024 5:39 AM Page 5



# భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని మంచి ప్రభుత్వ వైద్యశాల నిర్మాణం చేపట్టాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల**

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని మంచి ప్రభుత్వ వైద్యశాల నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మంత్రి ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి, కళాశాల స్థలం, వసతుల కల్పన లను తనిఖీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి, వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రికి దగ్గరగా ఉందని, నూతన కలెక్టరేట్ నిర్మాణం జరిగినందున, అప్పుడు పాత కలెక్టరేట్ లో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. రూ. 10 కోట్లతో పాత కలెక్టరేట్ కు రెన్నోవేషన్ పనులు, వసతుల కల్పన చేపట్టి, మొదటి సంవత్సరం తరగతులు నిర్వహించడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. భవిష్యత్తులో రెండో సంవత్సరం మరో వంద మంది విద్యార్థులు రానున్నట్లు, వసతుల దృష్ట్యా భవిష్యత్ అవసరాలకు అనుకూలంగా ఉందా లేదా అధికారులు పరిశీలన చేయాలన్నారు. రూ. 108 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాలకు సంబంధించి వివిధ భవనాలు వస్తాయని, వాటన్నిటికి కావాల్సిన స్థలం, స్థలాన్ని ఎలా సర్దుబాటు చేయాలో ఆలోచన చేయాలన్నారు. భవిష్యత్తులో మంచి కళాశాలకు కావాల్సిన వసతులన్ని ఉండాలి కాబట్టి కలెక్టర్, వైద్య కళాశాల అధికారులు మాట్లాడి, రాబోయే తరాలకు అన్ని వసతులతో మంచి వైద్య కళాశాల అందించేందుకు కార్యాచరణ చేయాలన్నారు. ప్రస్తుతం పాత భవనంలో తరగతులు జరుగుచున్నాయని, మరొకసారి క్రొత్త భవనాలకు స్థలాన్ని పరిశీలించి, తదుపరి నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశం ఉందని మంత్రి అన్నారు. ప్రభుత్వ వైద్యశాల కు సంబంధించి, అన్ని వివరాలు తెలుసుకోవడానికి క్షేత్ర పరిశీలన చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రాములు నాయక్, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. సి. సరిత, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు,కళాశాల వివిధ విభాగాల అధికారులు డా.ఎల్. కిరణ్ కుమార్, డా.బి.బాబు రత్నాకర్, డా.రాథోడ్ వినాయక్, డా. ఎం. రాధిక, డాబి.దివ్యదర్శిని, డా.డి.చండిప్రియ, డా.జి. కరిష్మ, ఆర్ఎంఓ లు డా.బి. అమర్ సింగ్,డా.బి.రాంబాబు,అధికారులు పాల్గొన్నారు.

# మెరుగైన పనితీరుతో లక్ష్యాన్ని చేరుకోవడం సులువు




టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఉద్యోగులందరూ నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను చేయడం తోపాటు తమ పని తీరును మెరుగుపరచడం వలన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడం సులువుతుందని మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ కన్వీనర్,ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్,కన్వీనర్ ఏరియా ఎస్ఓటు జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి లు తెలిపారు. సింగరేణి సిఎండి బలరాం ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాలలో భాగంగా ఏరియాలోని కేకే 5గనిపై మూడు బదిలీల్లో మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను, సాధించిన విషయాలను, భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో యంత్రాల వినియోగం, సింగరేణి అమలు చేస్తున్న సంక్షేమం,ఫైనాన్స్ తదితర విషయాలను కార్మికులకు విపులంగా వివరించారు. అదేవిధంగా కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు, కంపెనీకి ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలు, సాధించాల్సిన పనులను సైతం చర్చించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగులందరు కంపెనీ సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ,కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు,ఈ అండ్ ఎం ఏజీఎం నాగరాజు, ఎఫ్ అండ్ ఏ డిజిఎం ఆర్వీఎస్కే ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఐఈడి డిజిఎం పి రాజన్న, కేకే 5గని మేనేజర్ గని అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# యోగా పోటీలో ప్రథమ బహుమతి సాధించిన రమేష్

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-




ఆదివారం బెల్లంపల్లి పట్టణంలోని ఆర్యవైశ్య భవన్లో నిర్వహించిన కాకా వెంకటస్వామి స్మారక జాతీయస్థాయి యోగా పోటీల్లో పట్టణానికి చెందిన కొంపల్లి రమేష్ కుమార్ అద్భుతమైన ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించారు.బెల్లంపల్లి పట్టణంలోని నిర్వహించిన యోగా పోటీలలో 50-60 సంవత్సరాల విభాగంలో రమేష్ కుమార్ ప్రథమ బహుమతి సాధించారు. సందర్భంగా పట్టణంలో యోగా గురువులు,శిక్షకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# ఇవిఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో సోమవారం నుండి పారదర్శకంగా ఇవిఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీలు (ఫస్ట్ లెవల్ చెకింగ్) ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ వద్ద ఇవిఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు ఇవిఎం ల సిద్ధం కొరకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాకు వచ్చిన 3,794 బ్యాలెట్ యూనిట్లు,1,920 కంట్రోల యూనిట్లు, 2,263 వి.వి. ప్యాట్ యంత్రాల పనితీరు పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ఇవిఎం ల ఎఫ్.ఎల్.సి. పై మూడు రోజుల క్రితమే అన్ని రాజకీయ పక్షాలకు సమాచారం అందించామని తెలిపారు. సోమవారం నుండి, ప్రతిరోజు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 7.00 గంటల వరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా ప్రక్రియ చేపట్టబడునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ఖమ్మం, కల్లూరు ఆర్డీవోలు జి. గణేష్,అశోక్ చక్రవర్తి,ఎస్డీసి రాజేశ్వరి, తహశీల్దార్లు,కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్ఏ. విద్యాసాగర్, సీపీఐ(ఎం) పార్టీ ప్రతినిధులు పున్నయ్య, ఆర్. ప్రకాష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పువ్వళ్ల దుర్గాప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి ఫ్రాన్సిస్ , టిడిపి పార్టీ ప్రతినిధులు వాసిరెడ్డి రామనాథం, కె. కరుణాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**వేసవిలో త్రాగు, సాగు,నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి**

**డోర్నకల్ ఎమ్మెల్యే జాటోట్ రామచంద్రు నాయక్**

**చిన్న గూడూరు మండలంలో సర్వసభ్య సమావేశం**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త




అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కలిసి పని చేయాలనీ క్రమ శిక్షణ తోనే ప్రభుత్వ అధికారులకు తగిన గుర్తింపు వస్తుందని డోర్నకల్ శాసన సభ్యులు రామచంద్రు నాయక్ అన్నారు.చిన్న గూడూరు మండలంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు వల్లూరి పద్మా వెంకట్ రెడ్డి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రామచంద్రునాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులతో ప్రగతి నివేదిక ను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో త్రాగు, సాగు, నీటికి ఇబ్బందులు తలె త్తకుండా అది ,కారులు చర్యలు తీసుకోవాలనీ వివరించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతి ఉద్యోగి క్రమ శిక్షణతో, భాధ్యతగా పని చేసి గుర్తింపు పొందాలని కోరారు. వైధ్య, విద్య, పశు, మిషన్ భగీరథ, విద్యుత్, మరియూ వివిధ శాఖల ప్రగతి నివేదిక చదివి సభకు వినిపించారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునిగంటి కమలాకర్,మండల వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, ఎంపిడివో శ్యాం సుందర్, మండల కో ఆప్షన్ సభ్యులు మీర్జా మోసిన్ బేగ్, ఎంపివో కిన్నెర యాకయ్య,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తుంగతుర్తి మండల అధ్యక్షునిగా గుండాల కోమరయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



వికలాంగుల హక్కులు ఆత్మగౌరం రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ని బలోపేతానికి సంఘం నాయకులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు సోమవారం తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో నిర్వహించిన సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తోలిత తుంగతుర్తి మండల నూతన కార్యవర్గంలో మండల అధ్యక్షునిగా ఎన్నికైన గుండాల కొమరయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన వడ్లకొండ మధురాం రెడ్డి ని జిల్లా గౌరవ సలహాదారుడుగా ఎన్నికైన కటకం బ్రహ్మచారి లకు నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ 76 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగుల సమస్యలపై చట్టసభల్లో మాట్లాడే నాయకులు కరువయ్యాడే వికలాంగుల ఓట్ల తోని గద్దెనెక్కిన సకలాంగుల ప్రజాప్రతినిధులు వికలాంగుల సమస్యలపై చట్టసభలో మాట్లాడకుండా వికలాంగుల సమాజాన్ని విమర్శిస్తున్నారని విద్య ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ ఉన్న మాదిరిగానే చట్టసభల్లోను వికలాంగులకు జనాభా తమాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తేనే వికలాంగుల సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని చట్టసభలు వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేంతవరకు రాజకీయ పార్టీలపై రాజీలేని పోరాటం కొనసాక్షిస్తామని తెలిపారు సంఘం జిల్లా గౌరవ సలహాదారుడు కటకం బ్రహ్మచారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కుర్ర గోపి యాదవ్ సంఘం రాష్ట్ర నాయకులు షేక్ రఫీ పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీ దర్శన్ యాత్ర స్పెషల్ ట్రైన్‌కు జెండా ఊపిన ఎమ్మెల్యే, తీర్థ క్షేత్ర ట్రస్ట్ కో కన్వినర్ ధన్పాల్

**హాజరైన కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి, బీజేపీ నాయకులు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి అయోధ్యకు బయలుదేరిన అస్తా స్పెషల్ ట్రైన్ ను రామ మందిర అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ తెలంగాణ కన్వీనర్,కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి,ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ట్రస్ట్ కో - కన్వీనర్ ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా,అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ తెలంగాణ కో కన్వీనర్ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ మాటాడుతూ హిందూ సమాజం అంతా ఎప్పుడెప్పుడా అని రాములోరి దర్శనానికి ఎదురు చూస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం ప్రతేక రైల్స్‌ను నేటి నుంచి ప్రారంభించడం జరిగిందని, భక్తులందరికి ఇబ్బంది లేకుండా రైల్‌లో సరిపడా వసతులు కల్పించడం జరిగిందని,భక్తులందరు ముందస్తు రిజర్వేషన్ చేసుకొవాలని,ఆ బాల రాముని దివ్యమైన రూపాన్ని దర్శించుకోవడం మన పూర్వజన్మ సుకృతం అని అన్నారు,నిజామాబాదు నుంచి 13న స్పెషల్ ట్రైన్ ఉందని, ఇందూర్ భక్తులందరు ముందస్తు రిజర్వేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి, భారతీయ జనతా పార్టీ జిహెచ్ఎంసి కార్పొరేటర్స్, సౌత్ సెంట్రల్ రైల్వే డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రారండోయ్ వేడుక చూద్దాం..!

**- పొంగులేటి ఇంట మరో వివాహ వేడుక**

**- ఈనెల 18న ప్రసాద్ రెడ్డి తనయుని రిసెప్షన్ మహోత్సవం**

**- కల్లూరు నారాయణపురంలో భారీ సెట్టింగ్ తో ఏర్పాట్లు ముమ్మరం**



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంట మరో వివాహ వేడుకకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తనయుడు లోహిత్ రెడ్డి వివాహం ఈనెల 14న దుబాయ్ లో జరగనుంది. వివాహానంతరం రిసెప్షన్ వేడుకను ఈనెల 18న కల్లూరు నారాయణపురంలో నిర్వహించేందుకు భారీ సెట్టింగ్ తో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, ఎస్ఆర్ హెరీమ్స్ అధినేత శ్రీనివాస రెడ్డి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పొంగులేటి అభిమానులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా అధిక సంఖ్యలో ప్రజానీకం తరలొచ్చే అవకాశం ఉన్నందుకు ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. లక్షలాదిగా తరలివచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించి, తమ ఆతిథ్యాన్ని స్వీకరించాలని పొంగులేటి ప్రసాద్ రెడ్డి కోరుతున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
06-02-2024


## అంబటికి, ముత్తినేని కి ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని





మండల పరిధిలోని తిరుమలాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇటీవలే గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన అంబటి శాంతయ్యను, అదే పాఠశాలలో పనిచేస్తూ ఇటీవలే రిటైర్మెంట్ అయిన ముత్తినేని నాగేశ్వరరావుకు ,అదే పాఠశాలలో పార్ట్ టైం స్వీపర్గా పనిచేస్తూ ఇటీవలే రిటైర్ అయిన బెల్లం కొండ పుల్లయ్యను పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ కార్యదర్శి ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల్ నోడల్ అధికారి వీరపనేని శ్రీనివాసరావు, నాగులవంచ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రమోషన్ పై వెళ్లినవారు ,రిటైర్మెంట్ అయిన వాళ్ళ యొక్క సేవలను కొనియాడారు. పాఠశాల అభివృద్ధి కోసం, విద్యాభివృద్ధి కోసం వారు అంకితభావంతో పనిచేశారని వారు తెలిపారు. చక్కటి క్రమశిక్షణతో పని చేసే వారికి ఎక్కడైనా గుర్తింపు ఉంటుందని వారు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం బాబురావు ,పాఠశాల ఉపాధ్యాయులు అఫ్జల్ జానీ,సుంకర స్వాతి, ఎస్కే కరీముల్లా, గ్రామ కార్యదర్శి మరీదు రాధిక, అంగన్వాడీ టీచర్ సీతారత్నం, పాఠశాల సిబ్బంది వెంకమ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు .

## విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యుల ముఖ్య సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త బోనకల్

బోనకల్ ఫిబ్రవరి 05 : సోమ వారం మండల కేంద్రంలోని పంతంగి శ్రీనివాస చారి స్వగృహంలో బోనకల్ మండల విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు కొండపర్తి వీరభద్రా చారి అధ్యక్షతన తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం (రి.నెంబర్ 329/2021 )సభ్యుల ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో ఈనెల 11వ తేదీ ఆదివారం రోజు మధ్యాహ్నం 1-00 గంటకు తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం బోనకల్ మండల నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు. వడ్ల. హనుమాన్ గారు ,మరియు జిల్లా అధ్యక్షులు అలవాలా. నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి. దేవరకొండ. రమాదేవి, అనుగోజు. నరహరి చారి కొత్తూరు. రామాచారి, తాటికొండ. రవీంద్రాచారి గార్ల ఆధ్వర్యంలో సంఘ సభ్యుల సమక్షంలో ఎన్నుకోవాలని నిర్ణయించడం జరిగినది. కావున మండలంలోని విశ్వబ్రాహ్మణ సోదరీ, సోదరీమణులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు రావుట్ల సత్యనారాయణ చారి,పంతంగి శ్రీనివాసచారి, రావుట్ల వెంకటాచారి,నంచర్ల నరసింహ చారి, చిట్యాల రాజయ్యచారి ,మేడిద శ్రీనివాసచారి, వజ్రాల రాధాకృష్ణ చారి,చిట్టున్నోజు.సతీష్ చారి , రావుట్ల. కోటాచారి,రావుట్ల. లక్ష్మా చారి, పంతంగి. సురేష్ చారి, వెలది. రామాచారి,సాతెల్లి. నాగేశ్వరరావు చారి తదితర మండల నాయకులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.కావున విశ్వ బ్రాహ్మణ, విశ్వ ఖర్మ, సంఘ సభ్యులందరు ఈ సమావేశం లో పాల్గొని కార్యక్రమం ను జయప్రదం చేయవలసినదిగా కోరుచున్నారు.

## దయచేసి నన్ను కాపాడండి

### కిడ్నీతో బాధపడుతున్న మహిళ



టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

తన రెండు కిడ్నీలు చెడిపోయి బాధపడుతున్నానని తాను ఆర్థికంగా లేకపోవడంతో ఎవరైనా దాతలు తనకు తోచిన సహాయం చేసి తన కిడ్నీ మార్పిడికి సహకరించాలని బాసెట్టి శిరీష పలువురి దాతలను వేడుకుంటుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను కిడ్నీ ఇన్ఫెక్షన్ తో బాధ పడుతున్నానని తన కిడ్నీ మార్పిడికి 7 నుండి 8 లక్షలు అవసరమని డాక్టర్లు చెపు తున్నారని ఎవరైనా దాతలు తనను ఆర్థికంగా తల కొంత వేసి ఆదు కోవాలని కిడ్నీ సమస్యతో బాధ పడుతున్న బాసెట్టి శిరీష ఈ సందర్భంగా దయార్థ హృదయాలను వేడుకుంటు న్నానన్నారు. నేను కులాంతర వివాహం చేసు కున్నానని, చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన బాసెట్టి రజనీకాంత్ తో పదేండ్ల క్రితం నాకు వివాహం జరిగిందని, 9 సంవత్సరాల పాటు తమ కాపురం సజావుగా సాగిందని, తమకు ఒక బాబు ఉన్నాడన్నారు. నా ఆరోగ్యం బాగా లెక ఆసుపత్రిలో చూపిస్తే కిడ్నీల సమస్యలు ఉన్నాయని, వెంటనే కిడ్నీ ఆపరేషన్ చేయాలని డాక్టర్ చెప్పారన్నారు. నా భర్త కామారెడ్డిలో చిన్న ప్రయివేటు దుకాణంలో పని చేసుకుంటూ, కామారెడ్డిలోనే అద్దె ఇంట్లో ఉంటున్నామని, ఇప్పటి వరకు నిమ్స్, ఉస్మానియా తదితర ఆసుపత్రిలో చూపించుకోవడం జరిగిందని,డాక్టర్లు నిర్వహించిన తరువాత కచ్చితంగా కిడ్నీ ఆపరేషన్ చేయాలన్నారు. నన్ను మీ చెల్లిగా, కూతురిగా భావించి తల కొంత ఆర్థిక సాయం 9160643303 ఫోన్ పే లేదా గూగుల్పే ద్వారా అందిస్తారని ఆశిస్తూన్నానన్నారు.

## డిప్యూటీ సీఎం కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన సందుల గంగారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

డిప్యూటీ సీఎం మల్లు బట్టీవిక్రమార్క ని కలసిన సామాజిక ఆశయ సాధన సేవా సంగం వ్యవ స్థాపక అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షులు సందుల గంగారాం .డిప్యుటీ సీఎంకు హార్థిక శుభాకాంక్షలు తెలియ జేస్తూ.ఎస్సీల అభివృద్ధి కిబడ్జెట్లో భారీగా నిధులు కేటా యించాలని కోరారు.ఆయన వెంట దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు.




### విద్యార్థి, యువతే లక్ష్యంగా పెట్రేగిపోతున్న మత్తు మాఫియాకు అడ్డుకట్టావేయాలి

# విద్యా సంస్థల వద్ద నిఘా పెంచండి

### సీపీకి ఏఐఎస్ఎఫ్ వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



గంజాయ్...ఎంజాయ్... అంటూ మత్తు పదార్థాలకు బానిస వుతున్న విద్యార్థి, యువత ను కాపాడి రేపటి భారతావనిని నిర్మించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. స్థానిక ఖమ్మం సోమవారం ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సిపి సునీల్ దత్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాలయాలను అడ్డాగా చేసుకొని విక్రయదారులు విద్యార్థులు, యువకుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరికి మత్తు పదార్థాలు అలవాటు చేస్తుంటే మరికొందరిని మత్తు పదార్థాల రవాణాకు ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లోని విద్యార్థులపై ఈ ప్రభావం ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే గంజాయి విక్రయిదారులు విద్యాలయాలు, హాస్టల్స్ ను అడ్డాలుగా మలుచుకుంటున్నారన్నారని తెలిపారు. విక్రయిదారులు కొన్ని అడ్డాలను ఎంచుకొని అడ్డాలకు గంజాయిని అందజేస్తున్న పరిస్థితి దారుణంగా ఉందన్నారు. హాస్టల్ విద్యార్థులు, విద్యను అభ్యసిస్తున్న బాలురు, ఉపాధి లేక ఖాళీగా ఉంటున్న వారిని ఎంచుకొని గంజాయి రవాణాకు ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. కొద్ది సమయం కేటాయిస్తే ఎక్కువ డబ్బు వస్తుండడంతో విద్యార్థులు, యువకులు రవాణాకు సుముఖత వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ తర్వాత ఎడ్యుకేషన్ హబ్ గా ఖమ్మం నగరం అవతరిస్తున్న తరుణంలో ఖమ్మం జిల్లాలో గ్రామీణ ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి ఎక్కువ శాతం విద్యార్థులు వస్తుండడంతో విద్యాలయాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను ఆసరాగా చేసుకొని విద్యార్థులను యువకులను మత్తులో దించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా పోలీస్ యంత్రాంగం స్పందించి విద్యాలయాల్లో నిఘ పెంచి విద్యాలయాల్లో స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా చందూలాల్ నిఖిల్ ప్రతాప్ రాజు నరేష్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## బాపూనగర్ లో జీపీ పాలకవర్గానికి సన్మానం





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని బాపునగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కు, పాలకవర్గానికి గ్రామస్తులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా సర్పంచ్ మేఘవత్ సునీత రవిలకు, 8మంది వార్డు సభ్యులకు శాలువలతో, పూలమాలలతో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ఎడపల్లి మండలంలో నూతనంగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీకి తనతో పాటు వార్డు సభ్యులు ఎన్నిక కావడం తన అదృష్టమని సర్పంచ్ మేఘవత్ సునీత రవి పేర్కొన్నారు.తమ గ్రామ పంచాయతీ గతంలో ఠాణా కలాన్ గ్రామ పంచాయతీలో ఆమ్లెట్ విలేజ్ గా ఉండేదని, తండాలను పంచాయతీలుగా మార్చడంతో తమకు మొట్టమొదటి సర్పంచ్ గా, వార్డు సభ్యులుగా సేవ చేసుకొనే అదృష్టం లభించిందని వార్డు సభ్యులు పేర్కొన్నారు.పాలకవర్గం, గ్రామస్తులు,యువకులు సహాయసహకరలతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారి సందీప్,ఉపసర్పంచ్ కిరణ్, వార్డ్ సభ్యులు రజిత, గంగారాం, శంకర్, లక్ష్మి,లక్ష్మణ్, రమ,లహరి, కిరణ్, సెక్రటరీ స్వర్ణలత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్,ఈరంటీ లింగం, అంగన్వాడి టీచర్ లలిత, సుజాత,ఆశవర్కర్ రంగమ్మ, జిపి సిబ్బంది రాజయ్య, సింహాద్రి, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## నిమ్స్ మే లో రుణమేళ




టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను,ప్రారంభించాలనే వారి కోసం యూసుఫ్ గూడ లోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి నిమ్స్ మేలో ఫిబ్రవరి 7 రుణమేళ నిర్వహించనున్నారు. ఉరయం 9:30 నుండి సాయంత్రం 4:00 వరకు కొనసాగే అవగాహన కార్యక్రమంలో ప్రాజెక్టు నివేదిక తయారీ రుణం పొందే ప్రక్రియ వాటికి అవసరమైన పత్రాలు తదితర అంశాలను వివరించనున్నారు. ప్రముఖ ప్రభుత్వ రంగ ప్రైవేటు బ్యాంకు ప్రతినిధులు ఈ రుణమేళాలో పాల్గొంటారని నిర్వాహకులు తెలియజేశారు. ఈ యొక్క అవకాశాన్ని గ్రామీణ ప్రాంత యువత సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఇతర వివరాలు ఉచిత రిజిస్ట్రేషన్ కొరకు 04023633244/218/261 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని వారు తెలియజేశారు.

## జాతీయ సేవా పశువైద్య శిబిరాలు విజయవంతం



టైమ్స్ ఆఫ్ వార్త- బోనకల్

జాతీయ సేవా పథకంలో భాగంగా తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పశు వైద్య కళాశాల మరియు పశుసంవర్ధక శాఖ ఖమ్మం జిల్లా వారి ఆధ్వర్యంలో మండలంలోని మోటమర్రి మరియు ఆళ్లపాడు గ్రామంలో పశు వైద్య శిబిరాలు ఘనంగ,నిర్వహించినారు ఈ శిబిరంలో అధ్యాపక బృందం ప్రొఫెసర్ కళాశాల విద్యార్థులచే పశువులకు చికిత్సలు అందించినారు ఈ శిబిరంలో తిరిగి కట్టే పశువులు, గర్భకోశ వ్యాధులు దూడలకు నట్టల నివారణ వివిధ రకాల వ్యాధుల పేడ పరీక్షలు నిర్వహించి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినారు వెటర్నరీ అధ్యాపక బృందం వెటర్నరీ కళాశాల విద్యార్థులు, జిల్లా పశు వైద్యాధికారులు మాట్లాడుతూ మేలైన పశుగ్రాసాల పోషక విలువలు పాల ఉత్పత్తి యాజమాన్యం పద్ధతులు వివరించారు,ఈ కార్యక్రమంలో బుంగ రాములు, కందుల పాపారావు,మండల పశు వైద్యుడు డాక్టర్ అన్వేష్ మరియు వారి సిబ్బంది గోపాల్ రావు, నాగేంద్ర కుమార్,చిన్నయ్య, శ్రీకాంత్,ఉమాదేవి, బోనకల్ మండలంలోని గోపాలమిత్రులు అశోక్ నాగేశ్వరావు ,నాగుల్ మీరా, కరీం, వాసు, వీరయ్య, సురేష్, ప్రవీణ్, ప్రసాదు, ఉమాదేవి,త్రివేణి, పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంభానికి అండగా నిత్యావసర సరుకుల అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

జిల్లాలోని బీబీపేట్ మండలం యాడవరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వడ్ల సంగమేశ్వర్ గత ఐదు రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించారు.విషయం తెలుసుకున్న మాజీ మండల రైతుబంధు సమితి అధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ సోమవారం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం,నిత్యవసర సరుకులు అందజేశారు.ఈ సంధర్భంగా నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ సంగమేశ్వర్ వంటి చురుకైన కార్యకర్తను కోల్పోవడం ఆయన మరణం బాధాకరమని, పార్టీకి తీరని లోటని, బి ఆర్ ఎస్ పార్టీ ఎల్లపుడు కుటుంబానికి అండగా వుంటుందని, కుటుంభానికి భరోసా కల్పించేందుకు అన్ని విధాలుగా సహాకారం అందిస్తామని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ జన్మదినం సందర్భంగా బియ్యం,నిత్యవసర సరుకులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్ రావు, ఎంపిటిసి లక్కార్స్ రవి, ఉపసర్పంచ్ హరీష్, మాజీ సర్పంచ్లు వెంకటేశం,సొసైటి డైరెక్టర్ కిషన్ రావు,బిఅర్ఎస్ నాయకులు రాజిరెడ్డి,లింగం,సిద్దాగౌడ్,గురువాచారి,సత్యం పాల్గొన్నారు.

## ఆరోగ్య శిబిరానికి అనూహ్య స్పందన



టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జుక్కల్ శాఖ ఆధ్వర్యంలో జుక్కల్ మండలంలోని పెద్ద ఎడిగి గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సమస్యలు ఉన్నటువంటి ఓపి పేషెంట్ 190 మంది కి ఆరోగ్యానికి సంబంధించిన వివిధ రకాల పరీక్షలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఈసీజీ 45, టుడీఈకో42, రక్త పరీక్షలు 40 కంటి పరీక్షలు 20 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఆర్ సి ఎస్ జిల్లా చైర్మన్ రాజన్న, సెక్రటరీ రఘుకుమార్, కోశాధికారి దస్థిరం, జిల్లా హెల్త్ కోఆర్డినేటర్ డాక్టర్ విక్రమ్, ఎంపీటీసీ సునీత విజయ పటేల్, ఎక్స్ సర్పంచ్ వినోద్ అస్పత్వార్,పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ విఠల్ పటేల్, కల్లాలి ఎక్స్ సర్పంచ్ రమేష్ దేశాయ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గంగాధర్ రావు నాయక్, ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ ఉమాకాంత్ పటేల్, ఎంసీ నెంబర్స్ సుభాష్, గోరఖ్నాథ్, ఆనంద్ జాదవ్, ఉమాకాంత్ నాయక్, చంద్రకాంత్ నాయక్, సందీప్ నాయక్, ఓం శ్రీ నివాస్, గంగాధర్, శ్రీనివాస, బాలు, మాధవరావు, జ్ఞానేశ్వర్ బిచ్కుంద ఐఆర్ర్ సి ఎస్ అధ్యక్షులు కొలవార్ కుమార్ , రచ్చ శివకాంత్, వెంకట్ రమణ, డాక్టర్ ఓం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
06-02-2024
7

## బిజెపి జహీరాబాద్ పార్లమెంట్ లబర్తి కోకన్వీనర్ గా చందూరి హనుమన్లు యాదవ్ నియామకం



టైమ్స్ ఆఫ్ వార్తుబాన్సువాడ:

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడానికి జహీరాబాద్ పార్లమెంట్ లాభర్ది కో కన్వీనర్ చందూరి హన్మాండ్లు నియమించినందుకు జహీరాబాద్ పార్లమెంట్ ప్రబారి బద్దం మైపాల్ రెడ్డికి, జహీరాబాద్ పొలిటికల్ ఇన్చార్జి కామారెడ్డి శాసన సభ్యులు వెంకట రమణారెడ్డికి, జిల్లా అధ్యక్షురాలు మాజీ శాసన సభ్యులు అరుణ తారకి ధన్య వాదములు తెలిపారు. నాపైన నమ్మకం ఉంచి అప్పజెప్పిన బాధ్యతను కచ్చితంగా నిర్వహిస్తానని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఇంటింటికీ చేర వేరుస్తాను, అదే విధంగా రాబోయే ఎలక్షన్స్ లో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో బిజెపి గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని తెలుపుతున్నాను అని ఆయన పేర్కొన్నారు.

## ఈవీఎంల గోదాం ను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్తుబాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి సూచనల మేరకు నిజామాబాద్ లో రాబోవు పార్లమెంటు ఎలక్షన్లో భాగంగా ఈవీఎం గోదాం ల వద్దకి వెళ్లి గోదాంలో ఉన్నటువంటి ఈవీఎం లను నిజామాబాద్ జిల్లా కలక్టర్ హన్మంత్ తో కలిసి ఈవీఎం లను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తులసిరాం,బాన్సువాడ నియోజకవర్గ షోషల్ మీడియా ఇన్చార్జ్ బోయిడి లక్ష్మణ్ ముదిరాజ్ ఉన్నారు.

## తుజాల్పూర్, శేరి బీబీపేట గ్రామాల్లో విద్యార్థులకు అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి





జిల్లాలోని బీబీపేట్ మండలం తుజాల్పూర్, సేరి బిబిపేట్ గ్రామాల్లో ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, 3 అంగన్వాడి సెంటర్లు, ఒక పల్లె దవాఖాన లో ఉన్నటువంటి విద్యార్థులకు దళిత బహుజన ఫ్రంట్, జై భీమ్ సంఘం ఆధ్వర్యంలో విద్యా, వైద్యం అభివృద్ధి అంశాలపై అవగాహన సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జై భీమ్ సంఘం రాష్ట్ర నాయకులు తలారి ప్రభాకర్, దళిత బహుజన ఫ్రంట్ జిల్లా కో ఆర్డినేటర్ మేకల లావణ్య, తుజాల్పూర్ ఉపాధ్యాయులు, పల్లె దవాఖానా సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది అందరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ఆవరణలో పేరెంట్స్ కమిటీ సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్తుబాన్సువాడ:

శ్రీ సరస్వతీ శిశు మందిర్ బాన్సువాడ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం నాడు మధ్యాహ్నం రెండు గంటలకు నర్సరీ ఎల్కేజీ ఏ ,ఎల్ కే జి బి ,తరగతుల విద్యార్థుల పేరెంట్స్ కి పేరెంట్స్ మీటింగ్ ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో 30 మంది పేరెంట్స్ పాల్గొన్నారు వీరిని ఉద్దేశించి సూరంపల్లి మొగులయ్య ఈ విధంగా మార్గదర్శనం చేశారు .నేటి సమాజంలో తల్లిదండ్రులు పిల్లల పెంపకం ఎలా ఉండాలి ,తల్లిదండ్రులు పిల్లలతో ఎలా మెలగాలి ,ఏ విధంగా ఉండాలి, మొబైల్ ఫోన్స్ ను ఎక్కువగా వాడుతున్నారు దానిని ఎలా కంట్రోల్ చేయాలి , వీటన్నిటిని ప్రస్తావిస్తూ దీనికి తగిన విధంగా సమస్యలకు పరిష్కారం చూపించడం జరిగింది.తర్వాత పాఠశాల అభివృద్ధికి పేరెంట్స్ నుండి సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెజుగం సత్యనారాయణ , సూరంపల్లి మొగులయ్య, విజయలక్ష్మి మాతాజీ, నాగిరెడ్డి ఆచార్య పాల్గొనడం ,జరిగినది.

## ఆలోచించి నిర్ణయాలు తీసుకున్నప్పుడే ఉన్నత స్థాయికి చేరుకోగలరు

కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి

టైమ్స్ అఫ్ వార్త - సదాశివనగర్






ప్రతి వ్యక్తి గతాన్ని గుర్తుచేసుకుంటూ వర్తమానంలో సరిదిద్దుకుంటూ భవిష్యత్తు గురించి ఆలోచించి నిర్ణయాలు తీసుకున్నప్పుడే ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారని, ఆ స్థాయిలో మీరు రాణించాలని కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి విద్యార్థినులకు సూచించారు. సోమవారం సదాశివనగర్ మండలం మర్కల్ లోని సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన రెండు రోజుల రాష్ట్ర స్థాయి వైబ్రేషన్ ప్రోగ్రాం (కల్చరల్ పెస్ట్ ) లో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసి ద్వారిలో ఆత్మా విశ్వాసనాన్ని పెంపొందించడం కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో నలుమూల ఉన్న గురుకులాల నుండి ప్రధానాచార్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో పేరుకు ఉన్న విలువ డబ్బుకు రాదని, ప్రజలు గుర్తించినప్పుడే మనకు విలువ ఉంటుందని ఆ దిశగా సమాజ సేవకు పాటుపడాలని హితవు పలికారు. సమాజంలో మన ఎదుగుదలకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రభుత్వాన్నీ ప్రతి రోజు మననం చేస్తుకుంటూ మన వంతు సాయం చేయాలని అన్నారు. గురుకులాలలో చదువుకొని ఉన్నత స్థానాలలో ఉన్న ప్రతి ఒక్కరు మూలలను మరిచిపోవద్దని సమాజానికి తమవంతు సహాయం చేయాలని అన్నారు. పేద విద్యార్థులు భవిష్యత్తు నిర్మాణం కోసం గురుకులాలు నెలకొల్పిన, అన్ని సీట్లు భర్తీ కాకపోవడం పట్ల భాదను వ్యక్తం చేశారు. వచ్చే విద్యాసంవత్సరంలో అన్ని సీట్లు నిండేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు.సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని బాలికలు చదువులో రాణించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బాలికలు ఇష్టపడి చదివి ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొం దాలని, చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో రాణించాలన్నారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నందున, వారికి నచ్చిన రంగాన్ని ఎంచుకొని జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. పట్టుదల ఉంటే కానిదేది లేదని ప్రణాళిక బద్దంగా చదివి సమాజంలో మంచి గుర్తింపు ఉన్న ఉద్యోగాన్ని పొందాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రన్సిపాల్ రాధిక, వివిధ గురుకులాల ప్రధానాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్,పిట్లం మండలంల్లో ఉన్న కేజీబీవీ ప్రిన్సిపాల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి

విద్యార్థులకూ మెనూ ప్రకారం భోజనం కరువు,

నాసిరకమైన భోజనం పెడుతున్నారు....

ఈ కేజీబీవీ లలో సమయపాలన పాటించని

ప్రిన్సిపాల్ లు,ఉపాధ్యాయులు..

కేజీబీవీ జిల్లా ఆఫీసార్( జి సి డి ఓ) అధికారి పర్యవేక్షణ లోపం

విద్యార్థులకూ శాపం...

(టి ఎన్ వి ఎస్) జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ డిమాండ్....

టైమ్స్ ఆఫ్ వార్తు-బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ నియోజకవర్గంల్లో ఉన్న నిజాంసాగర్, పిట్లం, మద్నూర్ మండలల్లో ఉన్న కేజీబీవీ ప్రిన్సిపాల్ లు ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని తెలంగాణ నవనిర్మాణ విద్యారి సేన కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కనీసం విద్యార్థులకూ ప్రభుత్వం అందించే మెనూ ప్రకారం భోజనం పెడుతలేరని ఆయన పేర్కొన్నారు. ఈ మూడు కేజీబీవీ లలో అనేక అక్రమలు జరుగు తునయని ఆయన అన్నారు.ఇదంతా కేజీబీవీ జిల్లా జి సి డి ఓఆఫీసర్ అధికారి పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఇలా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.కామారెడ్డి జిల్లా డీఈవో ఈ మూడు కేజీబీవీ ల ఎస్ ఓ లపై విచారణ కమిటీ వేసి పరీక్షల సమయంలో విద్యా ర్థులకూ ఎటువంటి ఇబ్బందులకూ గురి కాకుండా చూడాలని ఆయన అన్నారు. వెంటనే జిల్లా అధికారులు స్పందించి ఈఎస్ఓలపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులనూ కోరారు.

## వైన్స్ ఎదురుగా ప్రమాదాలు, పట్టించుకోని అధికారులు

- మూడు రోడ్ల కూడలిలో ఉన్న వైన్స్

- అభ్యంతరం తెలుపుతున్న మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

జిల్లాలోని బీబీపేట్ మండల కేంద్రంలో ఆదివారం రోజు రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ సంఘటన మండల కేంద్రంలో ప్రధాన కూడలి వద్ద ఉన్న వైన్స్ ముందే జరిగింది. ఆదివారం వారాంతపు సంత ఉండడం వల్ల వేరే గ్రామాల నుండి వచ్చిన వారు కావలసిన కూరగాయలు తీసుకెళ్లే సమయాల్లో గ్రామాల నుండి వచ్చే రోడ్డుకు ఎదురుగా గల వైన్స్ ఉండడంవల్ల ప్రమాదాలు జరిగాయని ఇక్కడ స్థానికులు తెలిపారు. మూడు గ్రామాల రోడ్ల ఎదురుగా ఉన్న వైన్స్ ను ఇక్కడి నుండి తొలగించి, గ్రామ చివర్లో ఉండే విధంగా అధికారులు అనుమతులు ఇవ్వాలన్నారు. ఇకపై ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే, వైన్స్ పై దృష్టి పెట్టి గ్రామ చివర్లో వైన్స్ ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఇలాంటి ప్రమాదాలు ఇంకెన్నో జరిగే అవకాశం ఉందని గ్రామ ప్రజలు, మండల ప్రజలు కోరుతున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అంబులెన్స్ ను పిలిపించి గాయపడిన వ్యక్తులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రాష్ట్రం నుండి అయోధ్యకు బయలు దేరిన రైలు





టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాద్ నుండి అయోధ్యకు వెళ్తున్న మొట్ట మొదటి రైలు ను సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో జెండా ఊపి ప్రారంభించిన శ్రీ రామ మందిర దర్శన్ అభియాన్ రాష్ట్ర కన్వీనర్ కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని హిందువులు అందరు తెలంగాణ రాష్ట్రంలోని సికింద్రాబాద్ నుండి అయోధ్య వరకు వెళ్లి శ్రీ రాముణ్ణి దర్శించుకునేందుకు సౌత్ సెంట్రల్ రైల్వే వారు ఈ అవకాశాన్ని కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ గ్రామంలో లగ్నం సినిమా షూటింగ్ ప్రారంభోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం జనగామ గ్రామంలో లగ్నం సినిమా షూటింగ్ ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. జనగామ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త తిమ్మయ్య గారి వేణుగోపాల్ రెడ్డి డైరెక్షన్ లో సినీ నటుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ సారధ్యంలో లగ్నం సినిమా షూటింగ్ ప్రారంభోత్సవం జనగామ గ్రామంలో సాంప్రదాయ బద్ధమైన సన్నివేశాలలో చిత్రీకరణ జరిగింది. సామాన్య కుటుంబంలో జరిగే అతి గొప్ప లగ్నం పండగ యొక్క విది, విధానాలు సాంప్రదాయ ఆచార వ్యవహారాలు సనాతన లగ్గం యొక్క ప్రాముఖ్యత విశ్లే షణను వివరిస్తూ ఈ లగ్నం సినిమా ప్రదర్శన జరుగుతుందని సినీ చిత్ర యూనిట్ వర్గాలు తెలి పారు.ఈ కార్య క్రమానికి బీబీపేట్ మండల ప్రెస్ క్లబ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కన్న రవి గౌడ్, ఉపా ధ్యక్షుడు ఎల్లమైన శ్రీకాంత్,తిమ్మయ్య గారి వేణు గోపాల్ రెడ్డిని శుభాకాంక్షలు తెలియజేసారు.

## సి.ఐ.సంపంగి సత్యనారాయణ గౌడ్ ను సన్మానించిన బారాస నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్తుబాన్సువాడ:

బాన్సువాడనూతన రూరల్ సిఐ సంపంగి సత్యనారయణ గౌడ్ ని మానస పట్టణ అధ్యక్షుడు పాత బాలకృష్ణ గుప్తా ఆధ్వర్యంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన బాన్సువాడ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్యనాయకులు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షులు డాక్టర్ దుద్దాలఅంజి రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్,మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మోహన్ నాయక్,పట్టణఅధ్యక్షులు పాత బాలకృష్ణ గుప్తా,మాజీ ఎంపిపి మోహ మ్మద్ ఏజాజ్,కాప్షన్ బాబా ,శాది ఖానా చైర్మెన్ వహాబ్,ఖయ్యుము నిశత్,కౌన్సిలర్ లింగం ,హ కీమ్, రఫీ సోషల్ మీడియా కన్వీనర్ సయ్యద్ ఇలియాస్ అలీ,వీర రెడ్డి అజీమ్,కలిం, పాల్గొన్నారు.

## నాగారం మండలం పస్తాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పులుసు రమేష్ అకాల మరణం



వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ గారు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

నాగారం మండలం పస్తాల గ్రామానికి చెందిన పులుసు రాములు,పఔలుసు రమేష్ గారు ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి □10,000 రూపాయల ఆర్థిక సహాయం చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు శ్రీ మందుల సామెల్ గారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ గారు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు ఉన్నత శిఖరాలను అధిగమించాలి

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి







ప్రతి వ్యక్తి గతాన్ని గుర్తుచేసుకుంటూ వర్తమానంలో సరిదిద్దుకుంటూ, భవిష్యత్తు గురించి ఆలోచించి నిర్ణయాలు తీసుకున్నప్పుడే ఉన్నాత శిఖరాలను చేరుకోగలుగుతారని, ఆ స్థాయిలో మీరు రాణించాలని కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి విద్యార్థినులకు సూచించారు. సోమవారం సదాశివనగర్ మండలం మార్కల్ గ్రామ పరిధి లోని సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన రెండు రోజుల రాష్ట్ర స్థాయి వైబ్రేషన్ ప్రోగ్రాం (కల్చరల్ పెస్ట్ ) లో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసి దానిలో ఆత్మా విశ్వాసనాన్ని పెంపొందించడం కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నలుమూల ఉన్న గురుకులాల నుండి ప్రధానాచార్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో పేరుకు ఉన్న విలువ డబ్బుకు రాదని, ప్రజలు గుర్తించినప్పుడే మనకు విలువ ఉంటుందని ఆ దిశగా సమాజ సేవకు పాటుపడాలని హితవు పలికారు. సమాజంలో మన ఎదుగుదలకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రభుత్వాన్నీ ప్రతి రోజు మననం చేస్తుకుంటూ మన వంతు సాయం చేయాలని అన్నారు. గురుకులాలలో చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సంపాదించాన్నారు. పేద విద్యార్థులు భవిష్యత్తు నిర్మాణం కోసం అన్ని గురుకులాలు నెలకొల్పిన అన్ని సీట్లు భర్తీ కాకపోవడం పట్ల భాద వ్యక్తం చేస్తూ, వచ్చే విద్యా సంవత్సరంలో అన్ని సీట్లు నిండేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని కోరారు. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని బాలికలు చదువులో రాణించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బాలికలు ఇష్టపడి చదివి ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందాలని, చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో రాణించాలన్నారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నందున, వారికి నచ్చిన రంగాన్ని ఎంచుకొని జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. పట్టుదల ఉంటే కానిదేది లేదని ప్రణాళిక బద్దంగా చదివి సమాజంలో మంచి గుర్తింపు ఉన్న ఉద్యోగాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రన్సిపాల్ రాధిక, వివిధ గురుకులాల ప్రధానాచర్యులు తదితరులు పాల్గొన్నారు.

## వినోద్ కుమార్ మెమోరియల్ టోర్నీని ప్రారంభించిన ముత్యాల సునీల్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

బాల్కొండ నియోజకవర్గం లోని మెండోరా గ్రామంలో నిర్వహించిన తెలంగాణా రాష్టస్థాయి కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్ ను బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ టోర్నీకి బుట్టడి ప్రమోద్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి విచ్చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. విశిష్ట అతిథిగా నిజామాబాద్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విక్కీ యాదవ్ హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బుట్టడి వినోద్ కుమార్ స్మారక కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్న యువ యూత్ సభ్యులను, వారి మిత్రులను అభినందించారు. విక్కీ యాదవ్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల క్రీడల పై దృష్టిసరించి జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని, కీర్తిశేషులు బుట్టడి వినోద్ స్మారక రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్న వారి మిత్రులందరికీ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు తుమ్మల విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహించినట్లయితే క్రీడా పోటీలను గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందుతుందన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఫైనల్ మ్యాచ్లను ఇరుజొట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రామర్తి గోపికృష్ణ, మెండోరా ఎంపీటీసీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తింటి లక్ష్మి, ముత్యంరెడ్డి, బాల్కొండ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నాగేందర్, ముప్కాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యంరెడ్డి, బాల్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నవీన్ గౌడ్, సావిల్ పిఏసిఎస్ చైర్మన్ మచ్చర్ల రాజారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు సురేందర్, రాజేందర్, రాజేష్, నరేంద్ర చారి, శ్యామ్, నాగేష్, నరేందర్, ప్రేమ్ కుమార్, రమణ, సంజీవ్, ప్రవీణ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ లెవెల్ వెయిట్ లిఫ్టింగ్ లో జిల్లాకు ఐదు మెడల్స్





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి లో నిజామాబాద్ జిల్లా చెందిన లో మెడల్స్ సాధించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో భాగంగా ఇటీవల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కే. సంగీతరావు ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో ఎంపికలు నిర్వహించారు. ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో బాలికల విభాగంలో నలుగురు, బాలుర విభాగంలో ఐదుగురు ప్రతిభవంతులను రాష్ట్రస్థాయికి పంపించారు. అయితే కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 17 వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ లో భాగంగా ఎం. సింధు సిల్వర్ మెడల్, జి. మాలతి బ్రాంజ్ మెడల్ సాధించారు. అదేవిధంగా బాలుర విభాగంలో వి. సిద్దు సిల్వర్ మెడల్, రాంజీ సింగ్, ఎస్. కె. రెహాన్ బ్రాంజ్ మెడల్స్ సాధించారు. జిల్లా వెయిట్ లిఫ్టర్ల బృందానికి పీఈటీ మధుకర్ కోచ్ కం మేనేజర్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కే. సంగీతరావు, తదితరులు మెడల్స్ సాధించిన విజేతలను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## చెరువుల పరిరక్షణ బాధ్యత తీసుకుంది కాంగ్రెస్ ప్రభుత్వం

**శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా**

**ప్రతి అడుగు ముందుకు వేస్తాం..**

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.**



టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి

అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ (కుంటా)ను శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ స్థానిక నాయకులు,ప్రజలతో కలిసి పరిశీలించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు,చెరువుల అన్యాక్రాంతం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా స్పష్టమైన అవగాహన ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రతి డివిజన్ అభివృదే ద్యేయంగా ప్రతి అడుగు ముందుకు వేస్తాం అని వి.జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.సోమవారం రోజు అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ (కుంటా) లో చేపట్టాల్సిన సుందరికారణ పనులను,చేపట్టిన పనులను ఇరిగేషన్ అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, గఫుర్, డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, శశి, రవి, రాజా, సయ్యద్, రామచంద్ర, శ్రీను, సంగమేష్, సయ్యద్ గోవింద్,హరినాథ్ గౌడ్, ఎం.ఆర్.కె రెడ్డి, శంకర్,శ్రవణ్,భాను,శిరీష సత్తుర్,శ్రీదేవి,విజయ,కానకదుర్గ పాల్గొన్నారు.

## ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులను పర్యవేక్షించిన జగదీశ్వర్ గౌడ్ తో కలిసి పాల్గొన్న జీవీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ లో భవ్యాస్ తులసివనం రెసిడెంట్స్ అసోసియేషన్, నవోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సమస్యలు హౌఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులను పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లిహఇంఛార్జిహజగదీశ్వర్ గౌడ్ తో కలిసి పాల్గొన్న గొట్టిముక్కల వెంకటేశ్వర రావు జీవీఆర్ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ డివిజన్ లో నెలకొన్నహౌసమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలియజేసి వాటిని పరిష్కరించాల్సిందిగా జగదీశ్వర్ గౌడ్ కోరడం జరిగింది....

## శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గాభవాని అమ్మవారి ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయలను విరాళంగా అందజేత

**శేరిలింగంపల్లి భారతీయ జనతా పార్టీ ఇంచార్జి రవికుమార్ యాదవ్**



టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి డివిజన్ ,ఆదర్శ్ నగర్ కాలనీ లోనీ శ్రీ శ్రీ విజయ దుర్గాభవాని అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు , కాలనీ వాసులు మసీద్ బండ కార్యాలయం లో శేరిలింగంపల్లి భారతీయ జనతా పార్టీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ని కలిసి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరగా 1,00,000 రూపాయిలను విరాళంగా ఆలయ కమిటీ సభ్యులు గుణశేఖర్ , సతీష్, అశోక్ ,మురుగేష్ ,ధర్మరాజ్, రాజులకు చెక్కు రూపంలో అందించడం జరిగింది.

## సీసీ రోడ్డును పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 లోని సీసీ రోడ్ల కొరకు గతంలో ముప్పై ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరై, ఇప్పుడు నిర్మాణ పనులు పూర్తయిన ఆల్విన్ కాలనీ ఫేస్ 2 మల్లికార్జున స్వామి ఆలయం వద్ద నిర్మించిన నూతన సీసీ రోడ్డును డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా అంచుల వద్ద మట్టి వేయాలని, అలాగే మంచిగా క్యూరింగ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, సమ్మద్, పోశెట్టిగౌడ్, ఇంతియాజ్, వర్క్ ఇస్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు....

## కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు

**శేరిలింగంపల్లి ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్**

**మాదాపూర్ డివిజన్ బిఆర్ ఎస్ నుండి భారీ గా**

**కాంగ్రెస్ పార్టీ లో చేరికలు...**

**కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన జగదీశ్వర్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుబాష్ చంద్రబోస్ నగర్ బిఆర్ఎస్ బస్తి అధ్యక్షులు ముక్తర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లోకి భారీగా చేరికలు..కాంగ్రెస్ పార్టీలో చేరిన బస్తి అధ్యక్షులు బస్తీ సభ్యులు,కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్..శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని బస్తి/కాలనీల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని మంచి వ్యక్తి సేవ గుణంగల నేత జగదీశ్వర్ గౌడ్ కు తోడుగా అడుగులు అడుగై ముందుకు నడుస్తామని కార్యకర్తలు తెలిపారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండి ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తుందని,ప్రజా పాలనకు నిదర్శనంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని జగదీశ్వర్ గౌడ్ హామీ ఇచ్చారు.కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు,మహాలక్ష్మి పథకం రైతు భరోసా, గృహలక్ష్మి,యువ వికాసం, వృద్ధులకు, వికలాంగులకు చేయూత,6 గ్యారంటీ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని కాంగ్రెస్ పార్టీ అందరికీ న్యాయం చేసే పార్టీగా మీ అందరికీ తెలుసా అని కాంగ్రెస్ పార్టీతోనే అన్ని విధాలుగా ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం సీనియర్ నాయకులు సయ్యద్ గౌస్, నియోజకవర్గ నాయకులు మహిపల్ యాదవ్, మాదాపూర్ కాంటెస్టడ కార్పొరేటర్ నగేష్ నాయక్, మునఫ్ ఖాన్, ఇస్మాయిల్, సాజిద్ ,జఫ్ఫార్, ఆనంద్ సింగ్,మహేష్, మెయిన్, మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది...

## కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలతో ప్రజలు వ్యక్తపరుస్తున్నారు సంతోషం

**మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుబాష్ చంద్రబోస్ నగర్ బిఆర్ఎస్ బస్తి అధ్యక్షులు ముక్తర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి**

**కాంగ్రెస్ పార్టీ లోకి భారీగా చేరికలు..**

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి





శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి కాంగ్రెస్ పార్టీలో చేరిన బస్తి అధ్యక్షులు, బస్తీ సభ్యులు, కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని శేరి లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ప్రారంభించినారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని బస్తి/కాలనీల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని మంచి వ్యక్తి సేవ గుణంగల నేత జగదీశ్వర్ గౌడ్ అన్నకు తోడుగా అడుగులు అడుగై ముందుకు నడుస్తామని కార్యకర్తలు తెలిపారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండి ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తుందని,ప్రజా పాలనకు నిదర్శనంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని జగదీశ్వర్ గౌడ్ హామీ ఇచ్చారు.కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు,మహాలక్ష్మి పథకం రైతు భరోసా,గృహలక్ష్మి,యువ వికాసం,వృద్ధులకు,వికలాంగులకు చేయూత,6 గ్యారంటీ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని కాంగ్రెస్ పార్టీ అందరికీ న్యాయం చేసే పార్టీగా మీ అందరికీ తెలుసా అని కాంగ్రెస్ పార్టీతోనే అన్ని విధాలుగా ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం సీనియర్ నాయకులు సయ్యద్ గౌస్,నియోజకవర్గ నాయకులు మహిపల్ యాదవ్,మాదాపూర్ కాంటెస్టడ కార్పొరేటర్ నగేష్ నాయక్, మునఫాన్, ఇస్మాయిల్, సాజిద్, జఫ్ఫార్, ఆనంద్ సింగ్, మహేష్, మెయిన్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
06-02-2024


## ట్రంక్ లైన్ పనులు సజావుగా సాగేందుకు మదర్ డైరీ సహకరించాలి

**ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సిద్ధి వినాయక నగర్ నుండి కుంట్లూరు వరకు చేపడుతున్న ట్రంక్ లైన్ పనులు సజావుగా సాగేందుకు మదర్ డైరీ యాజమాన్యం సహకరించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.డివిజన్ పరిధిలోని సిద్ధి వినాయక నగర్ నందు జరుగుతున్న ట్రంక్ లైన్ పనులను సోమవారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి ట్రంక్ లైన్ ఈ కాలనీ గుండా మదర్ డైరీ నుంచి కుంట్లూరు వరకు కలపడం జరుగుతుందని తెలిపారు.అయితే మదర్ డైరీ యాజమాన్యం ట్రంక్ లైన్ లోపలనుండి తీసుకెళ్లడానికి సహకరించడం లేదన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు లేవని లెవెల్స్ కూడా కలవన్నారు.ఎట్టి పరిస్థితుల్లో మదర్ డైరీ లో నుంచి ట్రంక్ లైన్ తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా మదర్ డైరీ సభ్యులతో మాట్లాడుతూ ప్రజా అవసరాల కోసం ఇట్టి ట్రంక్ లైన్ నిర్మించడం జరుగుతుందని అందుకు మదర్ డైరీ యాజమాన్యం సహకరించాలని సుధీర్ రెడ్డి అన్నారు. ప్రజల సౌకర్యార్థం ట్రంక్ లైన్ పనులు చేపట్టడం జరుగుతుందని దానిని దృష్టిలో ఉంచుకొని సానుకూలంగా స్పందించాలన్నారు. కార్యక్రమంలో మాన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్,వాటర్ వర్క్స్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు లక్ష్మణ్,ఇంద్రకరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్టీయు కార్మిక విభాగం అధ్యక్షులు కర్కనాగరాజు పదవులకు రాజీనామా

**రాజీనామా పత్రాన్ని ఏమ్మెల్యే కృష్ణారావుకి పంపించారు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బి.ఆర్.ఎస్ పార్టీకి పదవులకు కర్కపెంటయ్య వారి కుమారుడు కార్మిక విభాగం అధ్యక్షులు కర్క నాగరాజు రాజీనామా చేశారు.బి.ఆర్.ఎస్ పార్టీ కూకట్పల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు కర్క పెంటయ్య వారి కుమారుడు కూకట్పల్లి నియోజకవర్గం బి.ఆర్.టీ.యు కార్మిక విభాగం అధ్యక్షులు కర్కనాగరాజు తమ పదవులకు రాజీనామా చేసారు. రాజీనామా పత్రాన్ని స్థానిక ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి పంపించారు. కర్కపెంటయ్య మాట్లాడుతు కూకట్పల్లి నియోజకవర్గంలోని వివిధ డివిజన్లకు పార్టీ ఇంచార్జి గా నా కుమారుడికి బి.ఆర్.టీ.యు కార్మిక విభాగం అధ్యక్ష పదవి అవకాశం ఇచ్చినందుకు తొమ్మిది సంవత్సరాలు వారితో కలిసి పనిచేసినందుకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## సాగర్ నీటిని విడుదల చేయడంతో మంత్రి ఉత్తమ్, కోదాడ శాసన సభ్యులు పద్మావతి రెడ్డికి పాలాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె మండలానికి సాగుకు సరిపడ నీటిని విడుదల చేయడంతో రాష్ట్ర బారి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ శాసన సభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి సోమవారం మండల పరిధిలోని నర్సింహ పురం గ్రామం లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్వర్యంలో ఫ్లెక్సీ లకు పాల భిషేకం చేసిన అనంతరం కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముది రెడ్డి మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో నే పెద్ద బడుగు బలహీనర్గాలకు అండగా నిలిచి అధుకున్న ప్రభుత్వమని తెలిపారు రైతులు పొలాలు వేసి పంటలకు సరిపడ నీటిని అందించి అధుకునే మనస్సు గల్ల నాయకుడు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో నేడు ప్రజా పాలన తో ముందుకు సాగుతుందని చెప్పారు ఈ కార్యక్రమం లో మండల అద్యక్షులు కీసర సంతోష్ రెడ్డి మండల నాయకులు పులి ఈదయ్య మామిడి వెంకటేశ్వర్లు శేకర్ రెడ్డి వెలుగు వీరయ్య గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేఎన్నికల్లో ఎన్డిఏ కూటమికి 400 సీట్లు

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ ఎదగనీయలేదని, పార్లమెంటును, విపక్షాన్ని, దేశాన్ని పతనావ స్థకి తీసుకెళ్లారని అన్నారు. దేశానికి బలమైన విపక్షం అవసరమన్నా రు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని చూడండి. ఖర్గే సభ నుంచి వెళ్లిపోయా రు. గులాం నబీ ఆజాద్ పార్టీని వదలి వెళ్లారఅని సూటిగా విమర్శిం చారు. ప్రతిపక్ష కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. మహిళలు, యువత, పేదలు, రైతులపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉంది. మైనారిటీల పేరిట ఎంతకాలం రాజకీయాలు చేస్తారు. ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలో తెలియని స్థితిలో విపక్షాలు ఉన్నాయి. వారి తీరుపై దేశ ప్రజలు తీవ్ర నిరాశతో ఉన్నారు. దేశంలో ఒక మంచి విపక్షం ఉండాల్సిన అవసరం ఉంది. కానీ, ఆ పాత్రను పోషించడంలో కాంగ్రెస్ విఫలమైంది. వారసత్వమే కాంగ్రెస్ దుకాణం మూసివేతకు కారణమవుతోంది. దానికి మల్లికార్జున ఖర్గే, ఆజాద్ బాధితులయ్యారు అని విమర్శించారు. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు, హోం మంత్రి అమిత్‌షాకు సొంత పార్టీలేమీ లేవని వ్యాఖ్యానించారు. భారతీయుల శక్తి సామర్థ్యాలపై కాంగ్రెస్‌కు ఎప్పుడూ నమ్మకం లేదని ప్రధాని ఆరోపించారు. ప్రధానిగా నెహ్రూ తన తొలి ప్రసంగంలోనే విదేశీయులతో పోలుస్తూ భారతీయులకు నైపుణ్యం లేదన్నారు. అప్పుడే ఆయన మన శక్తిపై విశ్వాసం వ్యక్తం చేయలేదు. నెమ్మదిగా, సోమరుల్లా పని చేస్తారని అన్నారు. ఇందిరాగాంధీ కూడా నెహ్రూ కంటే తక్కువేమీ కాదు. మనకి ఆత్మన్యూనత ఎక్కువని ఆమె చిన్నచూపు చూశారు. వారిద్దరికీ భారతీయుల శక్తిపై నమ్మకం ఉండేది కాదు. భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న దేశాన్ని, 5వ స్థానానికి తీసుకొచ్చాం.

# అసౌకర్యాలకు నిలయాలు ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలు

**పేరుకే ఎస్సీ ఎస్టీ పర్యవేక్షణ ఉన్నతాధికారులు...**

**ఏనాడు పర్యవేక్షించి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు?**

**పరీక్షా సమయాలలో హాస్టల్ విద్యార్థిని, విద్యార్థులలో చదువులపై శ్రద్ధ.. మానసిక వికాసం కోసం చర్యలు చేపట్టిన అధికారులు లేరు?**

**పదవ తరగతి విద్యార్థినుల ఆత్మహత్యల అనంతరం ఖాళీ అయిన హాస్టల్ డార్మెంటరీలు**

**110 మంది విద్యార్థినుల భవిష్యత్తుకు బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తున్న తల్లిదండ్రులు**

**భువనగిరి ఎస్ సి హాస్టల్ విద్యార్థినుల ఆత్మహత్యలు.. అనంతరం ఖాళీ అయిన హాస్టల్**

**పరీక్షల ముందు 110 మంది హాస్టల్ విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం??**











టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

బడుగు బలహీన వర్గాల విద్యార్థినీ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దెలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ స్థాయి ఉచిత చదువు, హాస్టల్ సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది. కానీ వారిలో మానసిక విజ్ఞానం, నైపుణ్యం, పట్టుదల నైపుణ్యం, చదువులపై శ్రద్ధ, మంచి భావాల కల్పనలో చర్యలు చేపట్టే అధికారులు మచ్చు కైనా లేక పోవడంతో వసతి గృహాలు జలసాల గృహాలుగా మారాయని సామాజిక వేత్తలు ఆరోపిస్తున్నారు. పేరుకే హరిజన గిరిజన మైనార్టీ విద్యాసంస్థలను నెలకొల్పుతున్నారనిన, కార్పోరేట్ స్థాయి కన్నా మించి వసతులు కల్పించి విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిండ్దేకు కృషి చేస్తున్నామని చెప్పుకునే జిల్లాస్థాయి అధికారులు ఆ వసతి గృహాలలో జరుగుతున్న తంతును ఏనాడైనా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి చర్యలు చేపట్టారా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోతుంది. మానసిక ఒత్తిడిని తట్టుకోలేక వసతి గృహాలలోని విద్యార్థిని విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్న విషయాలు తెలుసుకున్న ప్పటికీ విద్యార్థిని విద్యార్థులలో మానసిక డాక్టర్లతో కౌన్సిలింగ్ నిర్ణయించిన అధికారులు మచ్చు కైనా కనబడరు. సంఘటనలు చోటు చేసుకున్న సమయాలలో ప్రజా ప్రతినిధులు సందర్శించి అసువులు బాసిన విద్యార్థినీ విద్యార్థుల కుటుంబాలకు పరామర్శించి, మృతి చెందిన వారి దహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందజేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులలో ఆత్మస్థైర్యం కల్పించేందుకు కృషి చేయకపోవడంతో భయభ్రాంతులకు గురైన విద్యార్థిని విద్యార్థులు వసతి గృహాలను వదిలేసి ఇంటి ముఖం పట్టుకున్నారు. విద్యార్థిని విద్యార్థులకు ఇది పరీక్షా సమయం, పరీక్షలకు సిద్ధం కావలసిన సమయంలో, వారి భవిష్యత్తుకు పునాదులు వేసేందుకు ఉన్నత అధికారులు కృషిచే ఇక పోవడంతో విద్యార్థినుల భవిష్యత్తు భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారనున్నది. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్సి బాలికల వసతి గృహంలో గత శనివారం రాత్రి 10వ తరగతి విద్యాను అభ్యసిస్తున్న భావ్య , వైష్ణవి అనే విద్యార్థినులు వారి డార్మెంటరీ గదిలో వారి చున్నిలతో ఫ్యాన్లకు వురి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ విషయం సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న అమ్మాయిలు తల్లిదండ్రులు, ప్రజా సంఘాలు, అఖిలపక్షా నాయకులు సాయి కృప డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ధర్నాలు చేపట్టిన విషయం తెలిసిందే. ప్రజా ప్రతినిధులు, జిల్లాస్థాయి ఉన్నతాధికారులు, పోలీస్ అధికారులు, మృతి చెందిన బాలికల కుటుంబాలకు హామీలు కురిపించి శవాలన వారికి అప్పజెప్పిన విషయం కూడా తెలిసిందే. సోమవారం వారి వారి స్వస్థలాలలో వారిరు వురి దహన సంస్కారాలను నిర్వహించిన విషయం కూడా తెలిసిందే. కానీ భవనగిరి పట్టణంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులలో ఈ ఎస్సి వసతి గృహంలో ఉంటూ విద్య అభ్యసిస్తున్న సుమారు 110 మంది విద్యార్థినుల భవిష్యత్తు గురించి ఎవరు ఆలోచించలేదని విద్యా వేత్తలు ఆరోపిస్తున్నారు. ఆ విద్యార్థినులలో నెలకొని ఉన్న అయాందోళనను తొలగించి, వారిలో మానసిక వికాసాన్ని కల్పించే అధికారులు లేకపోవడంతో పేదరికంలో మగ్గుతున్న వారందరూ వారి బంధువుల గృహాలకో, స్వగృహాలకో తరలి వెళ్లిపోవడంతో నిత్యం విద్యార్థులతో కళకళలాడే వసతి గృహం బోసిపోయింది. విద్యార్థినులలో మానసిక వికాసం కల్పించి తాత్కాలికంగా ఇతరేతర మహిళ వసతి గృహాలలో విద్యార్థినులను తరలించి చదువుపై శ్రద్ధ చూపే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించి వారి భవిష్యత్తును పునాదులు వేసే అధికారులు కరువయ్యారు. ఇరువురి విద్యార్థుల ఆత్మహత్యల విషయం తెలుసుకున్న భువనగిరి ఎమ్మెల్యే సంఘటన స్థలానికి వస్తున్నారన్న విషయం తెలుసుకున్న అధికారులు హల్ చల్ చేశారే తప్ప విద్యార్థుల చదువు ఎలా? కొనసాగించాలన్న విషయంపై సోషల్ వెల్ఫేర్ ఉన్నత అధికారులు చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. అంతేగాక ప్రతి వసతి గృహంలో ప్రభుత్వం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్న ఉత్తర్వులు అమలైన దాఖలాలు లేని లేవు. కొన్నిచోట్ల సీసీ కెమెరాలు ఉన్న అవి పని చేయవు. హరిజన గిరిజన మైనార్టీ పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని గొప్పలు చెప్పుకునే అధికారులు హాస్టల్ వదిలి వెళ్ళిపోతున్న విద్యార్థులకు ఎందుకు ఆపలేకపోయారని ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. నేటి యువత జీవితం ం వారి స్వయంకృషి ం పట్టుదల ఌ విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులను వేసే విషయం సోషల్ వెల్ఫేర్ ఉన్నత అధికారులకు తెలియదా అని పేరెంట్స్ అసోసియేషన్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా భువనగిరి ఎస్సీ బాలికల వసతి గృహంలో ఉండి వివిధ ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులను గుర్తించి సత్వరమే ఆ విద్యార్థినులందరికీ తిరిగి పాఠశాల రప్పించి తాత్కాలిక వసతి గృహాన్ని వారి కోసం ఏర్పాటు చేయాలని ప్రజాసంఘాల నాయకులు జిల్లా యంత్రాంగంతో, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కోరుతున్నారు. ఈ దురదృష్టకరమైన సంఘటనపై కేసు నమోదు చేసి సమగ్ర విచారణ చేపట్టిన భువనగిరి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ టైమ్స్ ఆఫ్ వార్త తో మాట్లాడుతూ, మృతి చెందిన విద్యార్థినుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇప్పటికే సమగ్ర విచారణ చేపట్టామని, పి.ఎం.పి, క్లూస్ టీం, ఫోరెన్సిక్ నివేదిక అందగానే ప్రతిష్టమని చర్యలు చేపడతామని భువనగిరి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించిన వారెవరైనా వారిపై చర్యలు చెప్పడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

## అసెంబ్లీలో ఇక జలయుద్ధం

(మొదటిపేజీ తరువాయి)

చర్చకు సిద్ధం అని ప్రకటించారు. ఇందుకుమాజీమంత్రి హరీష్‌రావు కూడా సై అన్నారు. అసెంబ్లీలో కడిగి పారేస్తామని హెచ్చరించారు. మొత్తంమీద ఈ అంశం రానున్న అసెంబ్లీలో వాడీవేడీ చర్చలకు, వాగ్వాదాలకు దారితీసే అవకాశం ఉంది. ఈ క్రమంలో కృష్ణా జలాలపై సై అంటే సై అంటున్నాయి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు. ప్రాజెక్టుల అప్పగింత, నీళ్ల కేటాయింపులపై అసెంబ్లీ వేదికగా బిగ్ ఫైట్‌కు సిద్ధం అయ్యాయి. ఈ రకంగా వచ్చే అసెంబ్లీ వేదికగా తెలంగాణలో మరోసారి జలయుద్ధానికి సిద్ధం అయ్యాయి అధికార, విపక్షాలు. కృష్ణా జలాలపై కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య వార్ ఆఫ్ వర్డ్స్ జరిగాయి. కేంద్రంతో లాలూచీ పడి ప్రాజెక్టులు అప్పగించారని బీఆర్ఎస్ విమర్శిస్తే.. అందుకు బీజం వేసిందే మీరంటూ.. స్వయంగా సీఎం రేవంతే కౌంటర్ ఇచ్చారు. 60 ఏళ్లలో జరగని అన్యాయం.. తెలంగాణకు పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిందన్నారు. కేసీఆర్ హయాంలోనే.. ఏపీలో కొత్త ప్రాజెక్టులు వచ్చాయన్నారు సీఎం రేవంత్. పోతిరెడ్డిపాడు, మచ్చుమర్రి.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ లాంటివి కడుతుంటే కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. కృష్ణా నీళ్లు శ్రీశైలం చేరకముందే.. తోడుకుపోయేలా ఏపీ సీఎం జగన్ ఎత్తులు వేస్తే.. ఇంటికి పిలిచి పంచభక్ష పరమాన్నాలతో భోజనాలు పెట్టారన్నారు రేవంత్. కేసీఆర్ ఇంట్లోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ జీవో తయారైందని ఆరోపించారు. ప్రాజెక్టుల అప్పగింతకు, 299 టీఎంసీల వాటాకు కేసీఆర్ అంగీకరించారని.. వీటిపై అసెంబ్లీ వేదికగా చర్చిద్దామని సవాల్ విసిరారు. రేవంత్ సవాల్‌కు స్పందించిన హరీష్‌రావు.. అసెంబ్లీలో దిమ్మతిరిగే సమాధానం ఇస్తామన్నారు. చర్చకు తాము సిద్ధమని.. కాంగ్రెస్ బండారం అసెంబ్లీలోనే బయట పెడతామన్నారు హరీష్. మామ అల్లుళు కలిసి తెలంగాణకు అన్యాయం చేశారని కేసీఆర్, హరీష్‌రావుపై రేవంత్ విమర్శలు చేస్తే.. తెలంగాణకు అన్యాయం చేసే బిల్లు పెట్టిందే.. మీ మామ అంటూ హరీష్ కౌంటర్ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ముందు కృష్ణా జలాల వివాదం తెలంగాణలోని అధికార-విపక్షాల అస్త్రంగా మారింది. తప్పు మీదంటే మీదని ఇప్పటికే మాటల తూటాలు పేలుతున్నాయి. అసెంబ్లీలోనే తేల్చుకుందాం అంటూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సవాళ్లు చేసుకున్నాయి. ఈ నెల 8 నుంచి జరిగే బ్జడెట్ సమావేశాల్లో.. కృష్ణా నీళ్లపై హాట్ హాట్ డిస్కషన్ జరిగే అవకాశం ఉంది.మరోవైపు కృష్ణా ప్రాజెక్టుల వివాదం, సీఎం రేవంత్ వ్యాఖ్యలపై కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. కృష్ణా నదీ జలాలపై రేవంత్ సర్కార్ అనుసరిస్తున్న వైఖరిని కేసీఆర్, బీఆర్ఎస్ ముఖ్య నేతలు తప్పుబట్టారు. అలాగే తెలంగాణ కేబినెట్ తీసుకున్న పలు నిర్ణయాలను ఖండించారు.



## రిజిస్ట్రేషన్లలో టిఎస్ బదులు టిజి

(మొదటిపేజీ తరువాయి)

చేసుకునే వాహనాల నంబర్ ప్లేట్లపై మాత్రమే టీజీగా మార్చే యోచనలో అధికారులు ఉన్నారు. దీంతో ప్రస్తుతం టీఎస్‌గా ఉన్న నెంబర్ ప్లేట్లు కొనసాగనున్నాయి. అలాగే విభజన అనంతరం ఇంకా ఏపీ నెంబర్ ప్లేట్లతోనే 30 లక్షల వాహనాలు కొనసాగుతున్నాయి. అయితే ఇప్పటికే ఉన్న నెంబర్లు ప్లేట్లు అన్నీ మార్చుకోవాలా అన్న చర్చ నడుస్తుంది.ఇప్పటి వరకు ఉన్న అనధికారిక సమాచారం మేరకు టీఎస్ నెంబర్ ప్లేట్లను మార్చుకోవాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం జీవో ఇచ్చిన తర్వాత.. అప్పటి నుంచి కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాలకు టీజీ కేటాయిస్తారు. ఏపీ పోయి.. టీఎస్ వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్ అయిన వాహనాల నెంబర్లను మార్చు కోవాల్సిన అవసరం లేదు. అవి యధావిధిగా కొనసాగుతాయి. కొత్తగా వచ్చిన వాహనాలకు మాత్రమే టీజీ కేటాయిస్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇదే పద్ధతి కొనసాగింది. అప్పటి వరకు ఉన్న ఏపీ రిజిస్ట్రేషన్లు యధావిధిగా కొనసాగాయి. ఇప్పుడు కూడా అంతే అంటున్నారు కొందరు అధికారులు. ప్రభుత్వం జీవో వచ్చిన తర్వాత నుంచి రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే టీజీ ఉంటుంది. అలా కాకుండా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత టీఎస్ పేరుతో ఉన్న వాహనాల నెంబర్లు ప్లేట్లు మార్చాలి పెద్ద తలనొప్పిగా మారుతుందని.. కొన్ని లక్షల వాహనాలు ఉంటాయని.. అవన్నీ మార్చాలంటే కష్టం అంటున్నారు. ప్రస్తుతానికి అయితే టీఎస్ నెంబర్ ప్లేట్లను టీజీగా మార్చుకోవాల్సిన అవసరం లేదనేది కొందరు అధికారుల మాట.. బయట ప్రచారం జరుగుతున్నట్లు టీఎస్ నెంబర్ ప్లేట్లను టీజీ మార్చుకోవాల్సిన అవసరం లేదు.. మార్చుకోవాల్సిన అవసరం ఏదైనా ఉంది అంటే.. అప్పుడు అధికారికంగా ప్రకటిస్తారని.. అప్పటి వరకు వాహనదారులు ఎవరూ తమ నెంబర్ ప్లేట్లను టీజీగా మార్చుకోవద్దని సూచిస్తున్నారు అధికారులు.

## దేశం అభివృద్ధి చెందదు



ఇది వారికెంతో అవమానకరమన్నారు.ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మంత్రి అతిషికి ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. బీజేపీపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తీవ్ర విమ ర్శలు గుప్పించింది. ఆప్ ఎమ్మెల్యేలను బీజేపీ ప్రలోభాలకు గురిచేస్తోందన్న ఆరోపణలపై శనివారం కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేసింది ఢిల్లీ క్రైం బ్రాంచ్ పోలీసులు.. నిన్న ఆప్ మంత్రి అతిషీ నివాసానికి వెళ్లి నోటీసు లు అందజేశారు.గోవాలో ప్రభుత్వాన్ని బద్దలు కొట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మహా రాష్ట్రలో ఎన్సీపీ, శివసేనలను రెండు ముక్క లు చేశారు. కర్ణాటకలో ప్రభుత్వాన్ని పడగొ ట్టారు. రాజస్థాన్‌లో ప్రభుత్వాన్ని పడగొట్టేం దుకు ప్రయత్నించారు. ఇప్పుడు తమ ఎమ్మెల్యేలను సంప్రదించారని కేజ్రీవాల్ అన్నారు. తమ ఎమ్మెల్యేలకు బీజేపీ రూ.25-25 కోట్లు ఆఫర్ చేసిందని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, అతిషి ఆరోపించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 06-02-2024
10

## తొలి టెస్టులో ఇరగదీసిన దక్షిణాఫ్రికా కెప్టెన్ నీల్ బ్రాండ్

రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ జట్ల మధ్య మౌంట్ మౌంగానుయ్ వేదికగా తొలి మ్యాచ్ జరుగుతోంది. ఈ టెస్ట్‌లో దక్షిణాఫ్రికా కొత్తగా ఏర్పడిన జట్టు ప్రవేశించింది. కెప్టెన్ కూడా నీల్ బ్రాండ్ రూపంలో కొత్తవాడు. ఈ కొత్త కెప్టెన్ అద్భుతాలు చూపించాడు. నీల్ బ్రాండ్ ఈ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు పడగొట్టాడు. 147 ఏళ్ల చరిత్రలో తన అరంగేట్రంలో కెప్టెన్‌గా ఉన్నప్పుడు ఐదు లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు తీసిన మూడో ఆటగాడిగా నిలిచాడు. నీల్ బ్రాండ్ కంటే ముందు, బంగ్లాదేశ్‌కు చెందిన నైమూర్ రెహమాన్ నవంబర్ 2000లో ఢాకా టెస్టులో భారత్‌తో కెప్టెన్‌గా తన అరంగేట్రం మ్యాచ్‌లో 132 పరుగులకు 6 వికెట్లు పడగొట్టాడు. అదే సమయంలో, ఇంగ్లండ్‌కు చెందిన సీఏ స్మిత్, మార్చి 1889లో తన తొలి టెస్టులో కెప్టెన్‌గా ఉండగా, దక్షిణాఫ్రికాపై 19 పరుగులకు 5 వికెట్లు తీసిన ఘనతను సాధించాడు. అంటే, 147 ఏళ్ల టెస్టు చరిత్రలో తన తొలి టెస్టులో కెప్టెన్‌గా అరంగేట్రం చేసిన బ్రాండ్, ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు.ఇదొక్కటే కాదు నీల్ బ్రాండ్ తన పేరిట మరో రికార్డు సృష్టించాడు. అరంగేట్రం టెస్టులోనే 6 వికెట్లు తీసిన తొలి దక్షిణాఫ్రికా స్పిన్నర్‌గా నిలిచాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న మౌంట్ మౌంగానుయ్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 26 ఓవర్లలో 119 పరుగులిచ్చి 6 వికెట్లు పడగొట్టాడు. అతనికి ముందు, మార్చి 1889లో, దక్షిణాఫ్రికా స్పిన్నర్ ఆల్బర్ట్ రోస్ ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టులో 18 ఓవర్లలో 43 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు.న్యూజిలాండ్ తరపున అతిపెద్ద ఇన్నింగ్స్ ఆడిన రచిన్ రవీంద్ర వికెట్ కూడా దక్షిణాఫ్రికా కెప్టెన్ నీల్ బ్రాండ్ తీశాడు. రచిన్ 240 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. రాచిన్‌తో పాటు, బ్రాండ్ డారిల్ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్, మిచెల్ సాంట్నర్, మాట్ హెన్రీ, న్యూజిలాండ్ కెప్టెన్ టిమ్ సౌథీ వికెట్లను కూడా తీశాడు. రచిన్ రవీంద్ర డబుల్ సెంచరీ సాధించడానికి ముందు న్యూజిలాండ్ తరఫున మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ కూడా 118 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. గ్లెన్ ఫిలిప్స్ కూడా 39 పరుగులు చేశాడు.

## రచిన్ రవీంద్ర తన తొలి డబుల్ సెంచరీ



దక్షిణాఫ్రికాతో న్యూజిలాండ్‌లోని మౌంట్ మౌంగానుయ్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో యువ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ రచిన్ రవీంద్ర తన తొలి డబుల్ సెంచరీతో మెరిశాడు. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టుకు శుభారంభం లభించలేదు. ఓపెనర్లు టామ్ లాథమ్ (20), డెవాన్ కాన్వే (1) ఆరంభంలోనే వికెట్లను లొంగిపోయారు. ఈ దశలో కేన్ విలియమ్సన్, రచిన్ రవీంద్ర కలిసి న్యూజిలాండ్‌ను తొలి షాక్ నుంచి కాపాడారు. ఆరంభం నుంచి జాగ్రత్తగా బ్యాటింగ్ చేసిన రచిన్ రవీంద్ర.. కేన్ విలియమ్స్‌కు మంచి సహకారం అందించాడు. ఫలితంగా 241 బంతుల్లో విలియమ్సన్ తన 30వ టెస్టు సెంచరీని పూర్తి చేసుకున్నాడు. మరోవైపు ఆకర్షణీయమైన షాట్లతో పరుగులు రాబట్టిన రచిన్ రవీంద్ర 189 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో తొలి టెస్టు సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దీని ద్వారా టెస్టు క్రికెట్‌లోనూ సత్తా చాటడంలో రచిన్ రవీంద్ర సఫలమయ్యాడు. ఈ అజేయ సెంచరీలతో రచిన్ రవీంద్ర (118), కేన్ విలియమ్సన్ (112) మూడో వికెట్‌కు 219 పరుగులు జోడించారు. దీంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ 2 వికెట్లు కోల్పోయి 258 పరుగులు చేసింది. అనంతరం రెండో రోజు ఆట కొనసాగించిన కివీస్ జట్టు 511 పరుగులకు ఆలౌట్ అయింది. రచిన్ రవీంద్ర 240 పరుగులు చేశాక పెవిలియన్ చేరాడు. ఇందులో 26 ఫోర్లు, 3 సిక్సులు ఉన్నాయి. 24 ఏళ్ల రచిన్ రవీంద్రకు ఇది 3 అంతర్జాతీయ సెంచరీలు చేశాడు. ఇక టెస్ట్ క్రికెట్‌లో తన తొలి సెంచరీని డబుల్ సెంచరీగా మార్చేశాడు. ఇంతకు ముందు రచిన్ వన్డే క్రికెట్‌లో 3 సెంచరీలు చేశాడు. ఈ మూడు వన్డే సెంచరీలు 2023 ప్రపంచకప్‌లో వచ్చాయి. గత ప్రపంచకప్‌లో 10 మ్యాచ్‌లు ఆడిన రచిన్ 578 పరుగులు చేసి న్యూజిలాండ్ తరపున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. టెస్టు క్రికెట్‌లోనూ సెంచరీ ఖాతా తెరిచిన ఈ యువ స్ట్రైకర్ నుంచి రానున్న రోజుల్లో గొప్ప బ్యాటింగ్ ప్రదర్శనను ఆశించవచ్చు.

## మూడో టెస్టుకు విరాట్ కోహ్లీ దూరం!

వ్యక్తిగత కారణాలతో ఇంగ్లండ్‌తో తొలి రెండు టెస్టులకు దూరమైన టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ.. సిరీస్ మొత్తానికి దూరమవుతాడనే వార్తలు సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. ప్రస్తుతం విశాఖలో రెండో టెస్ట్ జరుగుతుండగా.. ఫిబ్రవరి 15 నుంచి రాజ్‌కోట్‌లో మూడో మ్యాచ్ ఆరంభం కానుంది. రాజ్‌కోట్ టెస్టుకు కూడా విరాట్ దూరమవుతాడని సమాచారం తెలుస్తోంది. అయితే ఇందులో ఎంత వాస్తవం ఉందో తెలియాల్సి ఉంది. తాజా నివేదికల ప్రకారం.. భారత క్రికెట్ నియంత్రణ బోర్డు (బీసీసీఐ)కు విరాట్ కోహ్లీ ఇప్పటివరకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదట. మూడో టెస్టుకు తాను అందుబాటులో ఉంటానో లేదో ఇంకా చెప్పలేదట. విరాట్ మళ్లీ తండ్రి కాబోతున్నాడని, ప్రస్తుతం అతను విదేశాల్లో ఉన్నాడని ఓ స్పోర్ట్స్ ఛానెల్ పేర్కొంది.

# రెండో టెస్టులో ఇంగ్లండ్‌పై టీమిండియా ఘన విజయం





వైజాగ్ టెస్టులో టీమిండియా అదరగొట్టింది. హైదరాబాద్ లో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకుంది. ఇంగ్లండ్‌పై 106 పరుగులు తేడాతో ఘన విజయం సాధించింది. 399 పరుగుల లక్ష్య ఛేదనలోనాలుగో రోజు ఇంగ్లండ్ 292 పరుగులక ఆలౌటైంది. జస్ ప్రీత్ బుమ్రా, రవి చంద్రన్ చెరో మూడు వికెట్లు తీసి ఇంగ్లండ్ నడ్డి విరిచారు. దీంతో ఐదు టెస్టుల సిరీస్ 1-1తో సమమైంది. మూడో టెస్టు ఫిబ్రవరి 15న రాజ్‌కోట్‌లో జరగనుంది. విశాఖపట్నం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టీమిండియా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. యశస్వి జైస్వాల్ డబుల్ సెంచరీ ఆధారంగా టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 396 పరుగులు చేసింది. జైస్వాల్ కెరీర్‌లో ఇదే తొలి డబుల్ సెంచరీ. అనంతరం ఇంగ్లండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 253 పరుగులు మాత్రమే చేయగలిగింది. జస్ప్రీత్ బుమ్రా 6 వికెట్లు తీసి ఇంగ్లండ్ ను కుప్పకూల్చాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా 255 పరుగులకు ఆలౌటైంది. శుభ్‌మన్ గిల్ సెంచరీ మినహా మరే బ్యాటర్ చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ లో బాగానే ఆడింది. అయితే భారత స్పిన్నర్ల ముందు నిలవలేకపోయింది. బెన్ డకెట్‌ను అశ్విన్ అవుట్ చేయగా, ఆ తర్వాత రెండో రోజు రెహాన్ అహ్మద్‌ను ఔట్ చేయడం ద్వారా అక్షర్ ఇంగ్లండ్ ను రెండో దెబ్బ కొట్టాడు. ఓలీ పోప్ అశ్విన్, జో రూట్ అశ్విన్ స్పిన్ మాయాజాలానికి చిక్కారు. ఇక ఇంగ్లండ్ తరుపున అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్న జాక్ క్రౌలీ హాఫ్ సెంచరీ పూర్తి చేసినా కుల్దీప్ యాదవ్ దెబ్బకు బలి అయ్యాడు. ఇక ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తన వికెట్ ను టీమిండియాకు బహుమతిగా ఇచ్చాడు. శ్రేయాస్ అయ్యర్ వేసిన డైరెక్ట్ త్రోతో అతను రనౌట్ అయ్యాడు. చివర్లో బెయిర్‌స్టో, హార్ట్లీ, షోయబ్ బషీర్‌లను అవుట్ చేయడం ద్వారా బుమ్రా ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌ను ముగించాడు. టీమిండియా బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ బ్యాట్‌తో విఫలమైనా.. ఫీల్డింగ్‌లో మాత్రం అదరగొడుతున్నాడు. వైజాగ్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఇప్పటికే సూపర్ రన్నింగ్ క్యాచ్ పట్టిన శ్రేయాస్.. అద్భుత త్రోతో కీలక ఆటగాడిని రనౌట్ చేశాడు. ఆర్ అశ్విన్ వేసిన 53వ ఓవర్ 4వ బంతి బెన్ ఫోక్స్ బ్యాట్ ఇన్‌సైడ్ ఎడ్జ్ తీసుకుని స్క్వేర్ లెగ్ వైపు వెళ్లింది. నాన్ స్ట్రైకర్ బెన్ స్టోక్స్ సింగిల్ కోసం ప్రయత్నించగా.. మిడ్ వికెట్ నుంచి పరుగెత్తుకుంటూ వచ్చిన శ్రేయాస్ డైరెక్ట్ హిట్‌తో రనౌట్ చేశాడు. దాంతో స్టోక్స్ నిరాశగా పెవిలియన్ చేరాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో ప్రమాదకరంగా మారుతున్న ఓపెనర్ జాక్ క్రాలే (76)ను అద్భుత క్యాచ్‌తో శ్రేయాస్ అయ్యర్ పెవిలియన్ చేర్చాడు. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో క్రాలే షాట్ ఆడగా.. బంతి గాల్లోకి లేచింది. బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో ఫీల్డింగ్ చేస్తున్న శ్రేయాస్.. వెనక్కి పరిగెత్తి డైవ్ చేసి మరీ బంతిని అందుకున్నాడు. విశాఖ టెస్ట్ మ్యాచ్‌లోశ్రేయాస్ రెండు ఇన్నింగ్స్‌లో కలిపి 56 (27, 29) పరుగులు మాత్రమే చేసిన విషయం తెలిసిందే.

# దిగ్గజాలను అధిగమించిన రవిచంద్రన్ అశ్విన్!

టీమిండియా వెటరన్ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అరుదైన ఘనత సాధించాడు. ఇంగ్లండ్‌పై టెస్టు క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా యాష్ రికార్డులకెక్కాడు. వైజాగ్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఓలీ పోప్‌ను ఔట్ చేసిన అశ్విన్.. ఈ అరుదైన ఘనతను అందుకున్నాడు. ఇప్పటివరకు ఇంగ్లండ్‌పై అశ్విన్ 96 వికెట్లు పడగొట్టాడు. అంతకముందు ఈ రికార్డు భారత మాజీ లెగ్ స్పిన్నర్ భగవత్ చంద్రశేఖర్ పేరిట ఉంది. భగవత్ చంద్రశేఖర్ 1964-79 మధ్య ఇంగ్లండ్‌పై టెస్టుల్లో 95 వికెట్లు పడగొట్టాడు. 45 ఏళ్ల పాటు ఈ రికార్డు చంద్రశేఖర్ పేరుపై ఉండగా.. తాజాగా రవిచంద్రన్ అశ్విన్ బ్రేక్ చేశాడు. ఈ జాబితాలో అనిల్ కుంబ్లే (92), బిషన్ సింగ్ బేడీ (85), కపిల్ దేవ్ (85), ఇషాంత్ శర్మ (67) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఈ మ్యాచ్‌లో అశ్విన్ మరో వికెట్ పడగొడితే.. టెస్టు క్రికెట్‌లో 500 వికెట్లు సాధించిన క్లబ్‌లో చేరుతాడు. అశ్విన్ భారత జట్టులో బంతితోనే కాకుండా బ్యాట్‌తో కూడా కీలక సభ్యుడిగా ఉన్నాడు. 2021లో చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో యాష్ సెంచరీ బాదాడు. ఉప్పల్ టెస్టులో ఆరు వికెట్లు తీసిన ఆర్ అశ్విన్.. వైజాగ్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. 12 ఓవర్లలో 61 పరుగులు ఇచ్చి.. ఒక్క వికెట్ కూడా తీయలేదు. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం తన మాయాజాలం చూపాడు. మూడో రోజు బెన్ డకెట్ (28)ను ఔట్ చేసిన అశ్విన్.. నాలుగో రోజు రెండు కీలక వికెట్లు పడగొట్టి భారత్‌ను పోటీలోకి తెచ్చాడు. ప్రమాదకరమైన ఓలీ పోప్ (23), జో రూట్ (16)లను యాష్ పెవిలియన్ చేర్చాడు. యాష్ మరో వికెట్ తీయాలని ఫాన్స్ కోరుకుంటున్నారు.



# శ్రేయస్ అయ్యర్ .. ఇక కష్టమే!

### మాజీ క్రికెటర్ ఆసక్తికర వ్యాఖ్యలు

సీనియర్ ప్లేయర్స్ ఛెతేశ్వర్ పుజారా, అజింక్య రహానే టెస్ట్ జట్టులో ఉండటంతో.. మొన్నటివరకూ శ్రేయస్ అయ్యర్‌కు టీమిండియాకు ఆడే అవకాశాలు పెద్దగా రాలేదు. ఒకవేళ వచ్చినా 1-2 మ్యాచులకే పరిమితం అయ్యాడు. సీనియర్లు ఇద్దరు ఫామ్ కోల్పోయిన నేపథ్యంలో శుభ్‌మన్ గిల్, శ్రేయాస్ అయ్యర్‌లకు సెలక్టర్లు అవకాశం ఇచ్చారు. మిడిలార్డర్‌లో జట్టును ఆదుకుంటారని ఆశిస్తే.. వరుసగా విఫలం అయ్యారు. ఎట్టకేలకు గిల్ ఇంగ్లండ్‌తో రెండో టెస్టులో సెంచరీ చేయగా.. శ్రేయస్ మాత్రం పేలవ ఫామ్ కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్‌తో చివరి మూడు టెస్టులకు అతడిని ఎంపిక చేయడం కష్టమేనని మాజీ క్రికెటర్లు అంటున్నారు. ఇంగ్లండ్‌తో తొలి టెస్టులో శ్రేయస్ అయ్యర్ 35, 13 పరుగులు చేశాడు. రెండో టెస్టులో 29, 27 పరుగులు చేశాడు. శుభారంభాలను శ్రేయస్ మరోసారి సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఓవైపు కుర్రాడు యశస్వి జైస్వాల్ సెంచరీ, హాఫ్ సెంచరీలు బాదుతుంటే.. సీనియర్ అయిన శ్రేయస్ ఫిఫ్టీ మార్క్ కూడా అందుకోలేకపోతున్నాడు. చివరిసారిగా అతడు 2022 డిసెంబర్‌లో హాఫ్ సెంచరీ చేశాడు. శ్రేయస్ ఫామ్‌పై భారత మాజీ పేసర్ జహీర్ ఖాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఫామ్ ఎంత కీలకమో శ్రేయస్ ఇప్పుడు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని, జట్టుతో పాటు అతడికీ ఫామ్ చాలా ముఖ్యం అని జహీర్ పేర్కొన్నాడు. 'ఫామ్ ఎంత కీలకమో శ్రేయస్ అయ్యర్ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. జట్టుతో పాటు అతడికీ ఫామ్ చాలా ముఖ్యం. ఇప్పటికే చాలాసార్లు అవకాశాలు వచ్చాయి. ఒక్క మంచి ఇన్నింగ్స్ ఆడలేదు. ఒక్క పేసర్ మాత్రమే ఇంగ్లండ్ జట్టులో ఉండగా.. మిగతావారంతా స్పిన్నర్లే. కాస్త కుదురుకుని పరుగులు చేస్తే బాగుండేది. ఇంగ్లండ్‌తో చివరి మూడు టెస్టులకు త్వరలో జట్టును ఎంపిక చేయాల్సి ఉంది. శ్రేయస్‌ను జట్టులో కొనసాగించాలా? వద్దా? అనే విషయంపై సెలక్టర్లకు ఓ క్లారిటీ ఉంది. కేఎల్ రాహుల్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. రజత్ పటిదార్ అరంగేట్రం చేయగా.. సర్ఫరాజ్ ఖాన్ అరంగేట్రం కోసం ఎదురు చూస్తున్నాడు. జట్టులో ఇప్పుడు తీవ్ర పోటీ ఉంది. శుభ్‌మన్ గిల్ సెంచరీ చేసి తన స్థానాన్ని కాపాడుకున్నాడు' అని జహీర్ ఖాన్ అన్నాడు.



## గాయంతో 3వ టెస్ట్‌కు శుభ్‌మన్ గిల్ దూరం!



విశాఖపట్నం టెస్టులో నాలుగో రోజు టీమ్ ఇండియాకు మరో బ్యాడ్ న్యూస్ వినిపించింది. ఈ వార్త టీమ్ ఇండియాలో ఆందోళనను మరింత పెంచింది. విషయం శుభ్‌మన్ గిల్‌కి సంబంధించినది కావడం తో ఉద్రిక్తత కూడా నెలకొంది. రెండో ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్ గిల్ సెంచరీ చేయడంతో భారత జట్టు ఇంగ్లండ్‌కు 399 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. కానీ, ఈ స్కోరును కాపాడుకునేందుకు నాలుగో రోజు టీమ్ ఇండియా మైదానంలోకి వచ్చేసరికి ఆటగాళ్లందరిలో శుభ్‌మన్ గిల్ కనిపించలేదు. అతను గాయపడినట్లు తేలింది. దీని కారణంగా అతను ఫీల్డింగ్ చేసేందుకు రాలేదు. దీంతో సబ్‌స్టిట్యూట్ ప్లేయర్‌గా సర్ఫరాజ్ ఖాన్ వచ్చాడు. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే శుభ్‌మన్ గిల్ ఎప్పుడు గాయపడ్డాడు? అసలు గాయమెలా అయ్యింది అంటూ సోషల్ మీడియాలో ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అసలు మైదానంలోకి రావడం కష్టంగా మారేంత గాయం ఎలా అయింది అంటున్నారు. గిల్ తన కుడి చేతి వేలికి గాయమైంది. నొప్పిని భరించాడు. అతను రెండవ ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసి సెంచరీ కూడా చేశాడు. కానీ, నాల్గవ రోజు మైదానం నుంచి నిష్క్రమించాడు.ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, శుభమాన్ గిల్ కాకపోతే ఎవరు? అంటే, అతను ఫీల్డ్‌కి మైదానంలోకి రాకపోతే, అతని స్థానంలో ఎవరు వచ్చారు? అయితే ఈ ప్రశ్నకు సమాధానం సర్ఫరాజ్ ఖాన్. విశాఖపట్నం టెస్టులో నాలుగో రోజు 399 పరుగుల లక్ష్యంతో టీమిండియా మైదానంలోకి రాగా, గిల్ స్థానంలో సర్ఫరాజ్ ఖాన్ వచ్చాడు. గిల్ గాయం అంత తీవ్రంగా లేదని ఇప్పుడు భావిస్తున్నారు. తద్వారా మూడో టెస్టులో టీమిండియాకు అందుబాటులో ఉండగలడు. అయితే, ప్రస్తుతం గాయం తీవ్రతకు సంబంధించి ఎటువంటి సమాచారం అందుబాటులో లేదు. అంతకుముందు, ఇంగ్లాండ్ శిబిరం కూడా దాని అతిపెద్ద బ్యాట్స్‌మెన్ జో రూట్ గాయపడిన వార్త వచ్చినప్పుడు గాయాలతో పోరాడుతున్నట్లు కనిపించింది. మూడో రోజు ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు రూట్ వేళ్లకు గాయమైంది. ఆ తర్వాత అతను మైదానం నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. 399 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇంగ్లండ్ ప్రస్తుతం 6 వికెట్లు కోల్పోయి 194 పరగులు చేసింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066